తుపాకులు! పిస్తోలు!!
4-12-1974 న ప్రారంభము
బొంబే డైయింగ్ ప్రత్యేక డోర్ యాడు
అన్నపూర్ణ
పాతలాంకా కచేరీవీధి. బస్టాండు (అం. న
ప్రారంభ రోజుల్లో ప్రత్యేక రకాలు
బోయిలైటు పై ప్రత్యేకం 20% డిస్కౌంటు

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO

విజయవాడ
సోమవారం
2-12-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

సంపుటం : 61
సంచిక : 237
పుటలు : 4
వెల : 25 పైసలు

ఆరోగ్యకరమైన పుష్టికరమైన
మీ ఆదాయం పరిమితులకు
సాధ్యమైన
శుక్రసంజీవన్
మిక్కిలి శక్తివంతమైన
బాలిక్ తో తయారయినది
రాంచి
కేవలం రూ. 40

రాష్ట్రంలో అటవీ సంపద అభివృద్ధికి విడిగా ఒక సంస్థ ఏర్పాటు : ముఖ్యమంత్రి వెల్లడి

"సి. ఆర్. పి. పై ఖర్చు ఏభై కోట్లకు పెరిగే సూచన టోయ్!"

"దేశంలో గొడవల్లేని రోజే లేదు. మరి యెంతన్నా పెరుగుతుంది ఖర్చు!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 1: రాష్ట్రంలో వ్యవసాయంలో, సమాంతరంగా పరిశ్రమలను అభివృద్ధి చేయటం ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేటి ఉదయం ఇక్కడికి 35 కి.మీ. దూరంలో గల పట్నంచెరువు వద్ద పార్టికిల్ బోర్డు కర్మాగారం శంకుస్థాపన సభకు అధ్యక్షత వహిస్తూ పేర్కొన్నారు.

భద్రాచలం వద్ద కాగితం కర్మాగారం స్థాపనకు, కేంద్రం లైసెన్సు మంజూరు చేసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పార్టికిల్ బోర్డు కర్మాగారం స్థాపనకు పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి శంకుస్థాపన చేశారు. తొలుత ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రారెడ్డి (ఎం. ఎల్. ఎ.) స్వాగతం చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ ప్రసంగం కొనసాగిస్తూ, కేంద్ర ప్రభుత్వం లైసెన్సు అభించిన కర్మాగారాల నిర్మాణం శీఘ్రంగా పూర్తి చేయవలసినదనీ, నిధుల కోసం సంతకాలు అవసరంలేదనీ అన్నారు.

నల్గొండ జిల్లాలో ఆముదపు పరిశ్రమ నమూనాయం స్థాపనకు కూడా కేంద్రం అనుమతి అభించగలదని ముఖ్యమంత్రి ఆశాభావం వెలిబుచ్చారు. అటవీ సంపద ఆధారంగా పరిశ్రమలు ఏర్పడుతున్నందున అడవుల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు శ్రీ వెంగళరావు వివరించారు.

రాష్ట్రంలో ఇప్పుడు పారిశ్రామికాభివృద్ధికి వున్నని వాతావరణం వుందనీ, ప్రభుత్వం కూడా అన్ని విధములా సహాయసహకారాలను అందజేస్తుందనీ ముఖ్యమంత్రిచెప్పారు పరిశ్రమల మంత్రి శ్రీ జనారెడ్డి ప్రసంగిస్తూ, విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయంలో ప్రజలు అపోహ చెందనవసరం లేదని స్పష్టం చేశారు. ఉక్కు కర్మాగారం రావటం తప్పనిసరి అయిన పక్షంలో.

రాష్ట్రంలో లోగడ రెండు పర్యాటక ఉద్యమాలవల్ల పారిశ్రామిక ప్రగతికెబ్బతిన్నదనీ ఇప్పుడు పరిశ్రమల స్థాపనకు వాతావరణం తగినదనీ, రాజకీయ సుస్థిరత ఏర్పడినదనీ శ్రీ జనారెడ్డి పేర్కొన్నారు.

దేశం ఎదుర్కొంటున్న ఆహార క్లిష్టస్థితి వల్ల ఈ ఏడాది వ్యవసాయరంగానికి ఎక్కువ నిధులు కేటాయింపబడినవని ఆయన చెప్పారు. అందువలనే విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వల్ప నిధులు కేటాయించటం జరిగిందనీ అయితే కర్మాగారం స్థాపన విషయంలో భీతి చెందవలసిన అవసరం లేదనీ అన్నారు. అందుకోసం అందోళన ప్రారంభించటం సమంజసంకాదని శ్రీజనారెడ్డి విజ్ఞప్తి చేశారు.

విశాఖ ఉక్కు కర్మాగారం నిర్మాణం విషయం తాను ముఖ్యమంత్రి కూడా కేంద్ర నాయకులతో సంప్రతించానని, అందువల్ల అపోహలకు తావివ్వవలదనీ ఆయన కోరారు. ఆందోళన చేయడం మంచిది కాదనీ ప్రస్తుత వాతావరణం అభివృద్ధికరంగా చేసుకుని రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని శ్రీ జనారెడ్డి చెప్పారు.

పారిశ్రామిక వికేంద్రీకరణ వల్ల ఉద్యోగ సౌకర్యాలు పెంచుకొని ప్రాంతీయ అసమానతలు తొలగించుకోవాలని ఆయన అన్నారు. విద్యావంతులయిన ధనికులు ప్రభుత్వోద్యోగాలకు ఎగబ్రాకకుండా పరిశ్రమలు నెలకొల్పటానికి ముందుకు రావాలని పరిశ్రమల

(మిగతా 3వ పేజీలో)



కొత్త చట్టం ద్వారా పంచాయతీ సర్పంచ్‌లకు హెచ్చు అధికారాలు : గుడివాడ సభలో మంత్రి శ్రీ లక్ష్మణదాసు వెల్లడి

("స్వకీయ విలేఖరి")

గుడివాడ, డిసెంబరు 1 : పంచాయితీ రాజ్య వ్యవస్థపట్ల విశ్వాసంవున్న అధికారులు, సిబ్బంది మాత్రమే పంచాయితీ రాజ్య సంస్థలలో పనిచేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్యశాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు పేర్కొన్నారు. పంచాయితీరాజ్య సంస్థలలో పనిచేసే వారందరికోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసే సమస్య పరిశీలనలో వున్నదని ఆయన అన్నారు.

కృష్ణాజిల్లాలోని పంచాయితీ సర్పంచ్‌ల మహాసభకు శ్రీ లక్ష్మణదాసు నేటి ఉదయం యిక్కడ ప్రారంభోత్సవం చేశారు. పంచాయతీ రాజ్య సంస్థలలో ప్రస్తుతం నెలకొనివున్న ప్రతిష్టంభనకు, నిస్సహకు ప్రభుత్వం కూడా కొంతవరకు కారణమని ఆయన చెప్పారు. సర్పంచ్‌లకు మరిన్ని అధికారాలు యిస్తూ సమగ్రమయిన ఒక శాసనాన్ని శాసన సభ వచ్చే సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. అయితే సర్పంచ్‌లు తమను గురించి, ప్రజల గురించి మరచిపోయి అన్ని నైతిక విలువలు కోల్పోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు. నైతిక ప్రమాణాలను మెరుగు పరచడానికి కృషి చేయవలసిందిగా ఆయన సర్పంచ్‌లకు ఉద్బోధించారు. గ్రామాలలో ముఖ్యంగా దుర్బల వర్గాలవారి పరిస్థితిని మెరుగు పరచేందుకు పనిచేయవలసిందిగా ఆయన వారికి సూచించారు.

కృష్ణాజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. సర్పంచ్‌లకు ఎక్కువ అధికారాలు అవసరమని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో దుర్బల వర్గాలకు పంపిణీ కోసం 8 వేల ఎకరాలు మాత్రమే వున్నట్లు చూపబడినప్పటికీ అక్రమ ఆక్రమణ దారులను తొలగించడం ద్వారా 26 వేల ఎకరాలను తాము సమీకరించగలిగామని అన్నారు. డొంకలుగా ఉద్దేశించిన భూములకు కూడా హరిజనులకు పట్టాలు యిస్తున్నారన్న ఆరోపణ గురించి ప్రస్తావిస్తూ అలాంటి సందర్భాలు ఏవీలేవనీ, ఏవయినా వున్నట్లయితే ఆ పొరపాటును వెంటనే నివారించగలమని చెప్పారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి పంచాయితీరాజ్య సంస్థల్లో మహిళలకు ఎక్కువ ప్రాతినిధ్యం వుండాలన్నారు. గుడివాడ సమితి అధ్యక్షుడు, కృష్ణా జిల్లా పంచాయితీరాజ్య పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎ. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు స్వాగతం చెబుతూ పంచాయితీలకు ఎక్కువ వనరులను సమకూర్చాలన్నారు. కంకిపాడు సమితి అధ్యక్షుడు శ్రీ పి. మాధవరావు, కంచికచర్ల సమితి అధ్యక్షుడు శ్రీ కె. వెంకటేశ్వరరావు మాట్లాడారు. జిల్లా అంతట నుంచి దాదాపు 700 మంది సర్పంచ్‌లు సభలో పాల్గొన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ ఎ. ఎస్. తివారీ, పంచాయితీరాజ్య సహాయ డైరెక్టర్ శ్రీ డి. కేశవరావు, జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ జి. వి. రెడ్డయ్య కూడా హాజరయినారు.

—:o:—

నవాడా, డిశంబరు 1 : శీతలవాయువుల మూలంగా ఇక్కడ ముగ్గురు పిల్లలు సహా అయిదుగురు మరణించారు.

సుచేత కృపలానీ కాలధర్మం

శ్రీమతి సుచేత కృపలానీ

న్యూఢిల్లీ, డిసెంబరు 1 : స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రముఖులలో ఒకరు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అగు శ్రీమతి సుచేత కృపలానీ గుండె జబ్బు వచ్చి ఈ ఉదయం 6.20 గంటలకు మరణించారు. ఆమె వయస్సు 67 సంవత్సరాలు.

ఛాతీలో విపరీతమైన నొప్పితో బాధపడుతున్న శ్రీమతి కృపలానీని ఇక్కడ ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేర్చిన సుమారు నాలుగుగంటల తరువాత ఆమె చనిపోయారు.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, వివిధ రాజకీయ పక్షాల నాయకులు ఆచార్య కృపలానీకి తమ సానుభూతి తెల్పడానికి వారి ఇంటికి వెళ్లారు.

శ్రీమతి కృపలానీని ఈ తెల్లవారు జామున 2.30 గంటలకు ఇన్‌స్టిట్యూట్‌లో చేర్చారు. తుది ఘడియలలో శ్రీమతి కృపలానీ పెద రుడు ఒకరు, సోదరి ఒకరు ఆమె ప్రక్కన ఉన్నారు.

ఆచార్య కృపలానీ ఇటీవల న్యూమోనియా వచ్చి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

రాష్ట్రపతి, ప్రధాని ప్రభృతుల శ్రద్ధాంజలి

కాంతిరికులకు శ్రీమతి సుచేతాకృపలానీ నిర్విరామ సేవ సంఘసేవ చరిత్రలో గర్వకారణమైన అధ్యాయంగా నిలుస్తుందని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

స్వతంత్ర భారత దేశంలో ఆమె బాధ్యతయుతమైన పెక్కు పదవులను అతి సమర్థవంతంగా నిర్వహించారని కూడా రాష్ట్రపతి శ్రద్ధాంజలి సమర్పించారు.

శ్రీమతి సుచేత కృపలానీ నవభారత ప్రముఖ మహిళలలో ఒకరని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అభివర్ణించారు.

"శ్రీమతి కృపలానీ మృతి నాకు దిగ్భ్రాంతి దుఃఖం కలిగించింది. నవభారత ప్రముఖ మహిళలలో ఆమె ఒకరు. నిర్వాహకురాలుగాను, పరిపాలకురాలుగాను ఆమె దీక్ష సామర్థ్యాలను ప్రదర్శించి జాతీయ జీవనంలో తమ స్మృతిని విడిచి వెళ్లారు. ఆచార్య కృపలానీకి నేను నా సానుభూతిని అందజేస్తున్నాను" అని శ్రీమతి గాంధి ఒక సందేశంలో తెల్పారు.

శ్రీమతి కృపలానీ ఆకస్మిక మృతివల్ల దేశం ఒక గొప్ప మహిళా మణిని, దేశభక్తురాలిని కోల్పోయిందని భారతీయ లోక్‌దళ్ నాయకుడు ప్రొఫెసర్ బలరాజ్ మధోక్ శ్రద్ధాంజలి ఘటించారు.

ఆమె మృతిపట్ల సంతాపం వ్యక్తం చేయడానికి నేడు ఎల్. డి. ఎల్. పార్లమెంటరీ సంఘ సమావేశం జరిగింది.

శ్రీమతి కృపలానీ స్వాతంత్ర్య సమర యోధురాలనీ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆమె పెక్కు హోదాలలో దేశ సేవచేశారనీ ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టరు ఎం. చెన్నారెడ్డి అభివర్ణించారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ఒక సందేశం పంపుతూ, శ్రీమతి కృపలానీ ఆస్మిక ప్రయాణం ఏర్పడిన లోటును భర్తీ చేయడం కష్టమని అన్నారు.

స్వాతంత్ర్యోద్యమంలో శ్రీమతి కృపలానీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సంస్థాకాంగ్రెస్ నాయకుడు అయిన శ్రీ సి.బి. గుప్తా అన్నారు.

ఆమెతోడనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఆచార్య కృపలానీకి తమ సానుభూతిని అందజేస్తూ ఒక టెలిగ్రామ్ పంపారు.

శ్రీమతి కృపలానీ ఈ దేశ ప్రజా జీవితంలో ప్రతిభావంతంగాను, హుందాగాను పెక్కు పాత్రలు నిర్వహించారనీ, ఆమె మృతివల్ల ఒక గొప్ప జాతీయవాదిని, దేశభక్తురాలినీ కోల్పోయామనీ ఉపరాష్ట్రపతి శ్రీ వి. డి. జత్తి తెల్పారు.

జీవిత విశేషాలు

శ్రీమతి సుచేత కృపలానీ ఆంబాలాలో స్థిరపడిన ఒక బెంగాలీ కుటుంబంలో జన్మించారు. అది బ్రహ్మ సమాజ మతం స్వీకరించిన కుటుంబం. శ్రీమతి సుచేత తండ్రి డాక్టరు ఎస్. ఎన్. మజుందార్‌కు స్వాతంత్ర్యోద్యమం పట్ల, సాంఘిక సంస్కరణల పట్ల గల అభిమానాన్ని, త్యాగశీలతను వారసత్వంగా పొందారు.

శ్రీమతి సుచేత ఢిల్లీ, విశ్వవిద్యాలయంలో చరిత్ర, సమకాలీన రాజకీయాలలో ఎం. ఏ డిగ్రీ పరీక్షలయందు అత్యంత ప్రతిభావంతంగా ఉత్తీర్ణులై స్వర్ణపతకం పుచ్చుకున్నారు. ఆ తరువాత ఆమె డెహ్రాడ్ హిందూ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌గా చేరారు. అప్పట్లో అక్కడ రాజ్యాంగ చరిత్ర ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆచార్య జె. బి. కృపలానీని వివాహం చేసుకుని ఉద్యోగం మానివేశారు. రాజకీయాలు, సంఘసేవ చేపట్టారు.

తొలుత ఆమె ఏ. ఐ. సి. సి. మహిళా విభాగానికి కార్యదర్శిగా పనిచేశారు. 1942లో ఏ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శిగా ఉన్న తన భర్త ఆచార్య కృపలానీ అరెస్టు అయిన తరువాత ఏ. ఐ. సి. సి. కార్యాలయాన్ని ఆమెయే నిర్వహించారు. తరిమిలా 1958 నుంచి 1960 వరకు ఆమె స్వయంగా ప్రధానకార్యదర్శిగా పనిచేశారు.

శ్రీమతి కృపలానీ రాజ్యాంగ పరిషత్తు సభ్యురాలుగా 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో జరిగిన చరిత్రాత్మకమైన పార్లమెంటు సమావేశంలో శ్రీమతి నందిత కృపలానీలో కలసి "వందేమాతరం" గీతం గానం చేశారు.

ఆ సంవత్సరం ఆమె కాంగ్రెసు కార్యవర్గ సభ్యురాలు అయ్యారు. అప్పుడు ఆమె వయస్సు 40 సంవత్సరాలు మాత్రమే. అంతకు ముందు ఎవ్వరూ అంత స్వల్ప వయస్సులో కార్యవర్గ సభ్యులుకాలేరు. తరిమిలా 1951 లో శ్రీమతి కృపలానీ, తన భర్త లోపాటు కాంగ్రెసు పార్టీని విడిచి, కిసాన్ మజ్దూర్ పార్టీలో చేరారు. ఆ పార్టీ టిక్కెట్టు మీదనే 1952లో లోక్‌సభకు ఎన్నికయ్యారు.

ఆచార్య కృపలానీ కాంగ్రెసుకు వ్యతిరేకంగా ఇంతా పోరాటం కొనసాగిస్తూనే ఉన్నప్పటికీ, కాంగ్రెసుపార్టీ, ఆనాటి సమావేశంలో పాక్షిరిజాన్ని ఆమోదిస్తూ తీర్మానం చేసినందుకు శ్రీమతి సుచేత తిరిగి కాంగ్రెసు పార్టీలో చేరారు. ఉత్తరప్రదేశ్ రాజకీయాలలో ప్రవేశించి, 1960లో ఆ రాష్ట్రమంత్రివర్గంలో కార్మికమంత్రి అయ్యారు. ఆనంతరం 1963 అక్టోబరు నుంచి 1967 మార్చి వరకు ముఖ్యమంత్రి పదవిని నిర్వహించారు.

1969 లో కాంగ్రెసు పార్టీలో చీలిక వచ్చిన అనంతరం శ్రీమతి కృపలానీ, శ్రీమతి గాంధికి వ్యతిరేకులైన కాంగ్రెసువాదుల పక్షాన చేరారు.

కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చడానికి వీలులేదు: వాజ్‌పాయ్ ప్రకటన

జమ్ము, డిశంబరు 1 : షేక్ అబ్దుల్లా కోరుతున్నట్లుగా జమ్మూ, కాశ్మీర్ ప్రతిపత్తిని 1953 నాటి స్థితికి పునరుద్ధరించడానికి తాము అంగీకరించబోమని, బలప్రయోగ వెనుకకు నెట్టడం సాధ్యపడదని జన సంఘం నాయకుడు శ్రీ అతల్ బిహారీ వాజపాయ్ నేడిక్కడ బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు.

కాశ్మీర్ మునవేశంలో అంతర్యాగమని, రాజ్యాంగంలోని 370 అధికరణాన్ని తొలగించాలని, జమ్ము, కాశ్మీర్‌ను భారతయూనియన్‌లోని ఇతర రాష్ట్రాల స్థాయికి తీసుకురావలసివున్నదని ఆయన అన్నారు.

బీహారులో జయప్రకాష్ ఉద్యమం, ఈ ఉద్యమం పట్ల ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరులు, దేశంలోని ఇతర ప్రాంతాలకు ఈ ఉద్యమం విస్తరిస్తుందంటే విషయాలపై వాజపాయ్ గంటసేపు ప్రసంగించారు.

అధికదరలు, వస్తువుల కొరత, నిరుద్యోగం, పరీక్షలు వాయిదాపడ్డం, పుస్తక పత్రికలలోవున్నవారి అనిశ్చిత పర్యవసానాలతో సమర్థన సంబంధాలు, ఫండ్‌లోయ సంపి వచ్చిన కాందిశీకుల పరిస్థితి మొదలైన అంశాలపై కూడా ఆయన మాట్లాడారు.

అంతకుముందు జనసంఘం అధ్యక్షుడు ఎల్. కె. అద్వాని మాట్లాడుతూ ఈ నాడు ముఖదేశంలో సిద్ధాంతాల మధ్య పోటీ సమస్య లేదని, అవినీతి నిర్మూలన పెద్ద సమస్యగా వున్నదని, ఇందుకోసమే జయప్రకాశ్‌నారాయన్ పుష్యమాన్ని ప్రారంభించారనిచెప్పారు.

—:o:—

ఎయిర్ ఇండియా సర్వీసులు పూర్తిగా అమలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1 : పైలట్ల సమ్మె తరువాత నేటినుండి ఎయిర్ ఇండియా విమాన సర్వీసులు సాధారణంగా నడుస్తాయి.

ఈ వారంనుండి పరో 34 విమానాలు భారత్‌నుండి విదేశాలకు ప్రయాణిస్తాయి. వీటితో సహా మొత్తం 68 విమాన సర్వీసులు నడిపేస్తున్నట్లు అవుతుంది.

—:o:—

ఆడపిల్లను వేధించిన నేరానికి జైలు ప్రాప్తి

రాజమండ్రి, డిసెంబరు 1 : రైలుబండ్లవంతెనపై 15 సంవత్సరాల వయస్సుగల బాలికను వేధించుకుతిన్న నేరానికి బోని మోహనరావు, నార్ల మోహనరావులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిని కోర్టులో హాజరుపరచగా బోని మోహనరావుకు రెండుసారాలు జైలుశిక్ష విధించారు. నార్ల మోహనరావుకు రు. 25 జరిమానా విధించారు. (స్వ. వి.)

సుచేత కృపలానీ మృతికి వెంగళరావు సంతాపం

హైదరాబాదు, డిసెంబరు 1: శ్రీమతి సుచేతకృపలానీ జాతీయోద్యమంలో పాల్గొన్న ప్రముఖులలో ఒకరనీ ఆమె ధైర్యం, నీతి తత్పరత, త్యాగనిరతి గలవారనీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ సంతాప సందేశంలో తెల్పారు.

ముఖ్యమంత్రిగా ఆమె నాయకత్వం క్రింద ఉత్తరప్రదేశ్ రాష్ట్రం పంచి అభివృద్ధిని సాధించిందని కూడా ఆయన అన్నారు.

మధ్యంతర ఎన్నికలు?

జమ్ము, డిసెంబరు 1 : 1975 మార్చి ఏప్రిల్‌లో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు జరుగటం లక్ష్యం కాబట్టి శ్రీ జయప్రకాశ్ నారాయన్ ఉద్యమంలో పాల్గొనే పార్టీలన్నీ కలసి ఎన్నికలలో సమిష్టిగా కృషిచేయాలని జనసంఘ కార్యవర్గం నేడు విజ్ఞప్తి చేసింది.

పార్టీ ఆంధ్రా కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ నేడు కార్యవర్గం చేసిన తీర్మానాన్ని పత్రికలకు విడుదలచేస్తూ ఇరవై ఎన్నికలలో ప్రభుత్వ అభ్యర్థి ప్రజల అభ్యర్థి అనేఇద్దరి పోటీచేసేటట్లుగా పుండాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

ఈ విధంగా వ్యూహం అమలు చేయడాన్ని జనసంఘం సమర్థిస్తుందనీ, అటువంటి వ్యూహాన్ని ఫిబ్రవరిలో జరిగే గుజరాత్ ఎన్నికలలో అమలు చేయవచ్చునని గూడా ఆయన సూచించారు.

జర్నలిస్టుల కుటుంబాలకు నల్గొండ పౌరుల విరాళం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

నల్గొండ, డిశంబరు 1 : నకిరేకల్లు దగ్గిరలో ఎమర్జెంసీలో మరణించిన పత్రికా రచయితల కుటుంబాలకు నల్గొండజిల్లా పౌరులు ఇవాళ నల్గొండలో జరిగిన బహిరంగసభలో వేలాదాలు ఒక లక్ష రూపాయల విరాళాలు అందజేశారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ గురువారావు వారికి ఆ మొత్తాన్ని అందజేశారు.

మరణించిన శ్రీ కృష్ణమోహనరావు, శ్రీ. అజీజు, శ్రీ రంగారావు, శ్రీ ఆనంద్ కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు. 15 వేల చొప్పున వారి కుటుంబ ప్రతినిధులకు అందజేశారు. గాయపడిన శ్రీ మహాదేవన్, శ్రీ మూర్తి, శ్రీ మురుగన్, శ్రీ నసీజు, శ్రీ జహీర్ లకు ఒక్కొక్కరికి 4 వేల రూపాయలు చొప్పున అందజేశారు. గాయపడిన ఎంగోలకరికి ఒక వెయ్యి రూపాయలు ఇచ్చారు. ప్రమాదంలో చనిపోయిన కుర్రవాడు ఇంద్రారెడ్డి తండ్రికి రెండు వేల రూపాయలు ఇచ్చారు. వారు డ్రయివరు భార్యకు రెండు వేల రూపాయలు ఇచ్చారు. రక్తదానం చేసిన రిజర్వు పోలీసులకు ఒక్కొక్కరికీ 116 రూపాయలు చొప్పున జరుపగనం ఇచ్చారు. వారికి, దెబ్బలున్నవారికి వైద్యం చేసిన వైద్యులకూ, పుష్పమాలలు సమర్పించారు.

రిపోర్టర్స్ గిల్డ్ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యం పౌరుల పక్షాన వారికి పుష్పమాలలు సమర్పించారు. పత్రికా రచయితల సంఘం అధ్యక్షులు శ్రీ బి. వాగేశ్వరరావు పౌర సంఘం వారికి ధన్యవాదాలు తెలిపారు. కలెక్టరు శ్రీ పి.లియాన సభకు అధ్యక్షత వహించారు. డాక్టర్ రంగనాయకులు శ్రీ బదరీనారాయణ అభిప్రాయాలు తెలిపారు.

—:o:—

కాపుసారా పట్టివేత

నెల్లూరు, డిసెంబర్ 1: ఇక్కడకు నాలుగు కిలోమీటరు దూరంలో కృష్ణా పట్టణం రోడ్డుపై అన్నవారి పాలెం సమీపంలో 325 లీటరుల కాపు సారాను సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ పి. వీరభద్రరావు పట్టుకున్నారు. నేరస్తులు పరారీ అయ్యారు. (స్వ.వి)

ఆంధ్రపై హైద్రాబాద్ జట్టు 301 పరుగులు ఆధిక్యత

విజయవాడ, డిశంబరు 1 : ఇక్కడ విజయవాడ—హైదరాబాద్ జట్ల మధ్య జరుగుతున్న రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో నేడు ఆట ముగిసే వేళకు హైదరాబాద్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 7 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసి, ఆంధ్రపై 301 పరుగుల ఆధిక్యతలో వుంది. ఆంధ్ర జట్టు మొదటిఇన్నింగ్స్‌లో 183 పరుగులకు ఆలౌట్ అయింది.

మొదటి ఇన్నింగ్స్‌లో 68వోవర్స్‌లో 282 పరుగులు చేసి, వేగంగా స్కోరు సాధించి సందుకు హైదరాబాద్ ఇప్పటికే బోనస్ పాయింట్ సంపాదించింది.

183 పరుగులకు ఆంధ్ర ఆలౌట్

ఇక్కడఆంధ్ర—హైదరాబాద్ జట్టుమధ్య జరుగుతున్నరంజీ క్రికెట్ పోటీలోనేడురెండవ రోజున టీవిరామ సమయానికిఆంధ్ర జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 183 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఆంధ్ర జట్టులోని కె. శంకర్ 61 (నాటవుట్) పరుగులుచేసి, ఈ జట్టులో ఎక్కువ స్కోరు అభించడానికి తోడ్పడ్డాడు.

లంచ్ విరామ సమయానికి 6 వికెట్ల నష్టానికి 90 పరుగులు మాత్రం చేసిన ఆంధ్ర జట్టు ఫాలో ఆన్ తప్పించుకోవడం కష్టమేనేమోననిపించింది. దాని లంచ్ విరామ సమయం తర్వాత ఆంధ్ర జట్టు బ్యాట్స్‌మన్ నిలదొక్కుకొని బాగా బ్యాటింగ్ చేశారు. శంకర్, ఆర్. వి. వి. కె. ప్రసాద్‌లు 56 నిమిషాల పార్టనర్ షిప్‌లో 66 పరుగులు సాధించారు. లంచ్ తర్వాత ఆట మొదటిగంటలో నిమిషానికి ఒక పరుగుకుమించి ఆంధ్రబ్యాట్స్‌మన్ సాధించగలిగారు. బి. రామప్రసాద్ సాధించిన 33 పరుగుల్లో 5 బవుండరీలు, కె.శంకర్ సాధించిన 61పరుగులలో (నాటవుట్) అయిదు బవుండరీలు, ఆర్. వి. వి. కె. ప్రసాద్ తీసిన 33 పరుగులలో నాలుగు బవుండరీలు వున్నాయి.

స్కోరు వివరాలు : హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్ 8 వికెట్ల నష్టానికి 282 పరుగులకు డిక్లేర్. ఆంధ్రజట్టు తొలి ఇన్నింగ్స్ శ్రీధర్—0, బి. రామప్రసాద్ 33, పాత్రుడు 17, ఐ. సి. ఆర్. మూర్తి 7, కె. చంద్రశేఖర్ రావు 4, మెహర్‌దాబా—0, కె. శంకర్ (నాటవుట్) 61, ఆర్. వి. వి. కె. ప్రసాద్ 33, హెచ్.రామప్రసాద్ 2, వి. రామమోహన్ 4, డి. జి. సి. ఎ. వర్మ 7, ఆదినారాయణ పరుగులు 15. మొత్తం 183 పరుగులకు ఆలౌట్.

వికెట్ల పతనం 1—0, 2—40, 3—55, 4—60, 5—80, 6—80, 7—146, 8—148, 9—156, 10—183.

బవులింగ్ వివరాలు : అబిద్ అలీ—11—5—18—1, గోవిందరాజు—6—3—11—0., జ్యోతి ప్రసాద్ 13—4—31—2., ముంతాజ హుస్సేన్ 14—4—44—1, ఎస్.వి. నరసింహారావు 16.4—1—38—3, షేర్ మెహతా 7—1—26.3

షేర్ మెహతా ఏడు నోవర్లు మాత్రం బవుల్‌చేసి 26 పరుగులు ఇచ్చి 3 వికెట్లు సాధించడం నేటిఆటలో ఒక విశేషం.

—:o:—

తూర్పుజర్మనీ ప్రధాని హార్స్ట్ సిండర్మన్ హైద్రాబాద్ ఆగమనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 1 : జర్మన్ డెమొక్రాటిక్ రిపబ్లిక్ మంత్రి మండలి అధ్యక్షులు శ్రీ హార్స్ట్‌సిండర్మన్ ఇవాళ ప్రత్యేక విమానంలో ఢిల్లీనుండి, హైదరాబాదు వచ్చారు. ఆయన వెంట ఆయన భార్య, పరివారం ఉన్నారు. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఆయన భార్య శ్రీమతి మంగాయమ్మ ఆ దంపతులకు స్వాగతమిచ్చారు. ముఖ్యమంత్రి తమ సహకార మంత్రులను, అధికారులనూ, అనధికారులనూ, వారికి పరిచయం చేశారు. శ్రీ సిండర్మన్, సైనికాభివందనం తీసుకున్నారు. ఆ తరువాత అక్కడ నుండి వారు, రాజభవనానికి వెళ్లారు. రేపు ఉదయం ఇ.సి.ఐ.ఎల్. కర్మాగారం చూస్తారు. రేపు మధ్యాహ్నం ఇక్కడ నుండి వారు లన్చ్ వెడతారు.

భారత్ తూర్పు జర్మనీలమధ్య దీర్ఘకాలిక సహకారం : సిండర్‌మన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1:భారత—తూర్పు జర్మనీ దేశాలు సంయుక్త సంస్థాన్ని నియమించటానికి ఒక ఒప్పందం కుదుర్చుకొనటం వలన యిరు దేశాల మధ్య ఆర్థిక, విద్య, శాస్త్రీయ, సాంకేతిక రంగాలలో దీర్ఘకాలిక సహకారానికి పునాదులు పడ్డాయని తూర్పు జర్మనీ ప్రధాని శ్రీ హెూర్స్ట్ సిండర్మన్ నేడిచ్చట అన్నారు.

భారత నాయకులతో తాము జరిపిన చర్చలను గురించి ఆయన చెబుతూ ఉపఖండం, దక్షిణ ఆసియాల క్లిష్ట సమస్యల విషయంలో యిప్పుడు తమకు మరింత అవగాహన కలిగిందని పేర్కొన్నారు. ఆగ్రా వెళ్ళటానికి ముందు తూర్పు జర్మనీ ప్రధాని వినూనాశ్రయంలో నేడు విలేకరులతో ప్రసంగించారు.

భారత్‌లో తాము జరిపిన చర్చల వలన భారత నాయకులు, ప్రధాని శ్రీమతి గాంధి అనుసరిస్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

విజయవాడ సర్కిల్

టెండరు ప్రకటన నెం. 3454 తేది 20 12 74

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు రిజిస్టరు చేయబడిన క్లాసు 1, 2, 3 కాంట్రాక్టర్లు, మరియు మరియు ప్రసిద్ధి చెందిన కాంట్రాక్టు చేయు ఫరమునుండియు సీలు చేయబడిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ విజయవాడ సర్కిల్, విజయవాడ -2 వారిచే విజయవాడలోనున్న వారికార్యాలయములో 27 12—74 సాయంత్రం 4—00 గంటల వరకు తీసుకొనబడును. మరియు అదేరోజున సాయంత్రం 4—30 గం. లకు సదరు టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరువారిచే తెరువబడును.

క్రమ సంఖ్య	పని వివరము	ప్రధమ దరావతు సొమ్ము	టెండరు ఫారము వెల	టెండరు ఫారములు దొరకు తేదీ మరియు సమయము
1.	ప్రకాశం జిల్లా, పొదిలి తాలూకా, ఉప్పపాడు గ్రామము దగ్గర పెద్ద వాగుకు అడ్డముగా వెరువు కట్ట నిర్మించుట (మిగిలిన పనులను).	రూ. 10,075	6 నెలలు	రూ. 15—45

2. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు తీసుకొనుటకు చివరితేది 20—12—74.
3. టెండరు ఫారములు పబ్లిక్‌వర్క్సు శాఖ విజయవాడ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో 21—12—74 నుండి 24—12—74వరకు ఆఫీసు పనిచేయు దినములో ఉదయం 11 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు అమ్మకమునకు లభించును.
4. అప్లికేషనులలో పాటు టెండరు షెడ్యూలు ధర, మరియు సేల్సుటాక్సు జమకట్టిన వేరు వేరు ట్రజరీ చలానాలు జతపర్చవలెను. టెండరు ఫారం ధర ఒంగోలు డివిజను ఎక్సిక్యూటివు ఇంజనీరు వారి ఖాతాకు జమకట్టవలెను. ప్రతినికి టెండరు షెడ్యూలు ధర రు. 15.00 సేల్సుటాక్సు రు. 0.45 పైసలు వేరువేరు చలానాలో "పి.డబ్ల్యు డి. III అండర్ రెవిన్యూ" మరియు "III సేల్సుటాక్సు" క్రింద కట్టవలెను. టెండరు ఫారమును పోస్టు ద్వారా పంపగోరువారు ఆదనముగా టెండరు ఫారముల ధరలో రు. 2—25 ట్రజరీలో జమకట్టవలయును. పోస్టు ద్వారా పంపబడిన టెండరు ఫారములు కోర్చోబడును లేక ఆలస్యముగా అందినను సూపరింటెండింగు ఇంజనీరు బాధ్యులుకారు.
5. సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు సకారణము తెలుపకయే ఏ ఒక్క టెండరు పైనను లేదా మొత్తం అన్ని టెండర్లనైనను తిరస్కరించుటకు లేదా సదరు పనిని అసలు టెండరు దార్లు మధ్య విభజించుటకు అధికారము కల్గియున్నారు.

(సం) యస్. కె. యస్. హుస్సేన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనుల శాఖ, విజయవాడ సర్కిల్, విజయవాడ—2.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ (రహదారులు - భవనములు)

చిట్ టెండరు నోటీసు

టెండరు 10/74—75 ది. 15—11—74.

ఈ దిగువ తెలియపర్చబడిన పనులకొరకు సీలుచేసిన టెండర్లు యల్. యస్. కాంట్రాక్టు పద్ధతిలో దిగువ సూచింపబడిన క్లాసుల క్రింద ప్రజాపనులశాఖ (రహదారులు—భవనములు) లో నమోదు అయిన కంట్రాక్టర్లనుండి, సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ, రహదారులు— భవనములు, ఏలూరు సర్కిలు, ఏలూరువారిచే వారి కార్యాలయమునందు ది 9—1—75 తేదీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం గం 3—30 నిమిషముల వరకు తీసుకొని అదేరోజు మధ్యాహ్నం గం 3—40 వి. లకు తెరువబడును.

ఇతర శాఖలలో నమోదు అయిన కంట్రాక్టర్లు, టెండర్లు షెడ్యూలు కొరకు పెట్టుకొన దరఖాస్తులో వారియొక్క నమోదు పత్రమును జతపర్చి దాఖలు చేయవలయును.

ప్రథమ ధరావతు సొమ్ము (Earnest Money Deposit) లేని టెండరు తిరస్కరించబడును.

క్రమ సంఖ్య	పని యొక్క పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	ప్రథమ ధరావతు సొమ్ము: చలానా లేక డి. డి. రూపంలో 1½%	ప్రథమ ధరావతు సొమ్ము: బ్యాంకు గ్యారంటీ రూపంలో 1%	టెండరు షెడ్యూలు అమ్మకపు తేదీ	టెండరు తెరువు తేదీ మరియు సమయము
1	2	3	4	5	6	7
1.	సిమెంటు కాంక్రీటు రోడ్డు అగు ఉయ్యూరు — పెల్లూరు రోడ్డు మైలు 0/0 నుండి 5/1 (అనగా లేజ్రోలు — ఉయ్యూరు — పెల్లూరు రోడ్డు కి.మీ. 29.30 నుండి 35.00 వరకు) తుండుచేయు పని కి. మీ. 29.30 నుండి 29.40 వరకున్నూ, కి.మీ. 32.67 నుండి 34.060 వరకున్నూ, మరియు కి. మీ. 34.634 నుండి 35.00 వరకు బి. టి. సెమీ గ్రౌటు చేయుట.	రూ. 63/—	రూ. 4300/—	రూ. 2850/—	12 నెలలు	1 నుండి 111 వ తేదీ
2	అశ్వరావుపాడు — అశ్వరావుపేట రోడ్డు కి.మీ. 75.00 నుండి 79.00 వరకున్ను ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	రూ. 63/—	రూ. 2800	రూ. 1870	డిటో	డిటో
3	కరికిలు — గురజాల రోడ్డు కి.మీ. 35.60 నుండి 44.00 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	రూ. 63/—	రూ. 3300	రూ. 2200	డిటో	డిటో
4	గుంటూరు— పెద్దాపాడురోడ్డు కి.మీ. 53.32 నుండి 56.244 వరకు ప్రత్యేక మరామత్తులు చేయుట.	రూ. 63/—	రూ. 1650	రూ. 1100	డిటో	డిటో
5	నందివెలుగు — నూజివీడు — జగ్గయ్యపేట రోడ్డు కి.మీ. 110.00 నుండి కి.మీ. 120.00 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	రూ. 63/—	రూ. 5000	రూ. 3350	డిటో	డిటో

టెండరు షెడ్యూలు, దరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు, ప్రజాపనులశాఖ రహదారులు— భవనములు, ఏలూరు సర్కిలు, ఏలూరువారికి ది 24—12—74న తేదీ సాయంత్రం 5 గం. లకు లేదా ఆలోపునసేరా చేరునట్లు పంపవలయును. పై దరఖాస్తులలో పేర్కొన్న పైన తెలియపర్చబడిన టెండరు షెడ్యూలు ఖరీదు, ఎటువంటి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. "982 P. W. III Other Remittances to the credit of Executive Engineer" వారి ఖాతాలోకు చెల్లించి, అందుమీదట పొందిన చలానా జతపర్చవలయును.

టెండరు షెడ్యూలు ఖరీదుగా Demand drafts స్వీకరింపబడవు.

టెండరు షెడ్యూళ్ళు ది 31—12—74 నుండి ది 4—1—75 వ తేదీ వరకు కార్యాలయము పనిచేయు దినములో సాయంత్రం గం 5—00 వరకు యివ్వబడును.

ముఖ్యగమనిక:— టెండరు షెడ్యూళ్లు పోస్టుద్వారా పంపబడవు. ఏలూరు సర్కిలు కార్యాలయములో తీసుకొనవలయును.

ఏలూరు
ది 15.11.74

టి. శ్రీనివాసముదలి,
సూపరింటెండింగు యింజనీరు.

చేసిన వాగ్దానాలకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది : ముఖ్యమంత్రి ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

చెన్నై, డిసెంబరు 1 : ఆంధ్రదేశానికి కీర్తితెచ్చిన చెన్నలు శ్రీ వెంగళరావుగారు కృష్ణా వారు చేసిన పునాదులు మీద పారిశ్రామికంగా మనం ముందుకు సాగిపోతున్నామని చెన్నాల అని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు యిక్కడకు సమీపాన్న మూరంలోగల నగరం ఎద్ద శ్రీ వెంగళరావు రామకృష్ణస్మారక కళాశాల ఆవరణలో ఆడిటోరియం, గ్రంథాలయ భవనాలను శంఖుస్థాపన చేసిన సందర్భంగా పేర్కొన్నారు. విద్య సంస్థ అధ్యక్షులు శ్రీమతి సి. రాజేశ్వరరామకృష్ణన్ ప్రశంసనీయమైన కృషి చేస్తున్నారన్నారు. కళాశాల నిర్వహణ అంతతేలికయిన విషయం కాదని అది నిజమయినంతకావడానికి మంచి సిబ్బంది, విద్యార్థులు ఉండాలని ముఖ్య మంత్రి అన్నారు. కళాశాలకు పట్టణాలకు ఎంతదూరంగావుంటే అంతమంచిదని శ్రీ రామకృష్ణన్లాంటివారు ఒకరిద్దరు యీ కళాశాల నుంచి తయారయితే అవ్యక్తి వంతులంతని కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉత్సవ సభలో ప్రసంగిస్తు శ్రీవెంగళ రావు చెప్పారు.

విద్యాశాఖమీద నూరుకోట్లు ఖర్చు పెట్టున్నామని అది సద్వినియోగం కావాలని అన్నారు. ప్రభుత్వం తాను చేసిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఖర్చుపెట్టున్నదబ్బు సద్వినియోగమవుతున్నప్పుడు ప్రభుత్వం, పన్నులు చెల్లించేవారు సంతోషిస్తారన్నారు.

అయిదు సంవత్సరాలుగా పాలకవర్గం వారు ప్రభుత్వ సహాయం లేకుండా కళాశాలను నిర్వహించారని యీ సంవత్సరంనుంచి గ్రాంటు లభిస్తుందని అన్నారు. క్రమశిక్షణగల పౌరులు యీ కళాశాల నుంచి రావాలని అన్ని రంగాలలోను రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళాలని ముఖ్యమంత్రి అన్నారు.

ఉత్సవ సభకు కె. సి. పి. లిమిటెడ్ నుద్రాసు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. ఎస్. దత్ అధ్యక్షత వహించారు. కళాశాల స్థానపన చరిత్రను వివరించారు. కళాశాల మంచి ఫలితాలను సాధిస్తున్నదన్నారు.

రేపల్లెతాలూకా విద్యావృద్ధి సంఘం అధ్యక్షురాలు శ్రీమతి పి. రాజేశ్వరరామకృష్ణన్ ముఖ్యమంత్రి ప్రభృతులకు స్వాగతంచెప్పారు. శ్రీ వి. రామకృష్ణన్ గుణ విశేషాలను సేవలను ప్రస్తుతించారు. 30 ఎకరాలలో గ్రామీణ వాతావరణంలో ఏర్పాటు చేసిన ఈ కళాశాల దక్షిణభారతానికి శాంతినికేతన్‌గా రూపొందాలన్న ఆకాంక్షను వ్యక్తపరచారు.

కార్యదర్శి డా. ఎన్. వి. కృష్ణారావు నివేదికను సమర్పించారు. 1969 లో కళాశాల పని ప్రారంభమయిందని ప్రస్తుతం 800 మంది విద్యార్థులు ఉన్నారని అన్నారు. కళాశాలకు రు. 10 వేలు అంతకుపైన విరాళాలు యిచ్చిన వారికి ముఖ్యమంత్రి ద్వారా పాలకవర్గంవారు సన్మానంచేశారు. చిత్రపటాలవిష్కరించారు.

శ్రీ పాతూరి సుబ్బయ్యకు సూతనపత్రాలు యిచ్చి సత్కరించారు.

ఆడిటోరియం లైబ్రరీల నిర్మాణం పూర్తిచేయడం జరుగుతుందని అధ్యక్షులు శ్రీ దత్ తమ ముగింపు ప్రసంగంలో తెలిపారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె. ఉమాపరమూర్తి వందన సమర్పణ చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మునిసిపల్ పరిపాలనశాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు రోడ్లు, భవనాలశాఖమంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు, గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య, శ్రీమతి దుర్గాంబరామకృష్ణ, శ్రీ అడుసుమిల్లి విశ్వేశ్వరరావు, శ్రీ అనగాని భగవంతరావు ఎం. ఎల్. ఏ.' శ్రీయడం చెన్నయ్య ఎం. ఎల్. ఏ., శ్రీ ఉన్నవచినయ్య, డా. ఎన్. వి. కృష్ణారావు; డా. రాజగోపాలరావు ప్రభృతులు వేదిక నలంకరించారు.

ఆడిటోరియం లైబ్రరీ భవనాలకు ముఖ్య మంత్రి శంఖుస్థాపన చేశారు.

ఉత్సవ సభకు శాసన సభ్యురాలు శ్రీమతి విజయరామానుజం, శ్రీ యడ్లపాటి వెంకట్రావు ఎం. ఎల్. ఎ., డి. ఇ. ఒ. శ్రీమతి కె. సావిత్రి, శ్రీ తుంగల రాధాకృష్ణమూర్తి శ్రీ పుతుంబాక శ్రీరాములు ప్రభృతులు హాజరయారు.

సరిసర గ్రామ ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

విద్యార్థి సంఘం

మునిసిపల్‌పరిపాలనశాఖమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడుఅధ్యక్షతన నగరం వి.ఆర్.ఎం. కళాశాల ఆవరణలో జరిగిన ఉత్సవ సభలో రహదార్ల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు కళాశాల విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రదేశం పారిశ్రామికంగా ముందుకు సాగడానికి పునాది వేసినవారు శ్రీ వెంగళరావుడి రామకృష్ణ అని శ్రీ వెంకట్రావ్ తమ ప్రసంగంలో పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం విద్యపై ఖర్చుపెడ్తుంది. పుస్తకాలు విరాళాలు యిస్తున్నారు. అయినా డబ్బు చాలడంలేదు. అయితే యీ ఖర్చుతో భావితీవితంలో పనికివచ్చేవారు ఎంతమంది తయారవుతున్నారన్నది గమనించాలని ఆయన అన్నారు.

చదువు పూర్తి అయిన తరువాత స్వయం వ్యక్తులు కావాలని విద్యార్థి దశను సద్వినియోగం చేసుకోవాలనిఆయనహితవుచెప్పారు.

మంచి ఆశయాలతో క్రమశిక్షణతో విద్యార్థులుప్రవర్తించాలని,విహారయాత్రలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ వెంకట్రావు సూచించారు. వివిధ రంగాలలో అరితేరిన వారిచేత ఉపన్యాసాలు ఇప్పించాలన్నారు.

సభకు అధ్యక్షత వహించిన మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ శ్రీ రామకృష్ణతో తమకుగల పరిచయాన్ని వివరించారు.

క్రమశిక్షణతో విద్యార్థులను అధ్యాపకులు చక్కదిద్దాలని ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా భాగస్వాములేనని అన్నారు. శ్రీరామకృష్ణ ఆశయాలను ఆదర్శాలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు సంచరించాలని, విజ్ఞానంగల విద్య సంఘానికి ప్రయోజనకరమని అన్నారు.

విద్యార్థి అధ్యాపకుని పట్ల గురుత్వం ఉంచాలని, అధ్యాపకుడు ఆదర్శంగా వ్యవహరించాలని శ్రీ సుబ్బారాయుడు చెప్పారు. నగరంలోని ఈ కళాశాలదక్షిణభారతాని శాంతినికేతన్ కావాలన్నారు. ఇది గురుతరమైన బాధ్యత అని విద్యార్థులు అధ్యాపకులు దానిని నెరవేర్చాలని అన్నారు. విద్యార్థి దశలో రాజకీయాలలో దిగితే ఉపకారం కంటే అపకారమే ఎక్కువ ఉంటుందేమోనన్నారు.

మాజీ మంత్రి శాసన సభ్యుడు శ్రీ అనగాని భగవంతరావు మాట్లాడారు. రేపల్లె తాలూకా అవసరాలు తీర్చడానికి మరొక జూనియర్ కళాశాల కావలసి ఉంటుందన్నారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె. ఉమాపరమూర్తి, విద్యార్థి సంఘం అధ్యక్షులు ప్రారంభంలో స్వాగతం పలికారు.

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక బ. తదియ : 1974వ సం. డిసెంబరు 2 సోమవారం సూర్యు: బ. తదియ : ప. 2.20. లగ్న : సా. 10.32, వర్జ్యం: రా. 9.38 మొదలు 11.07 వరకు.

1974వ సం. డిసెంబరు 3 మంగళవారం మంగళ: బ. చవితి : ప. 11.51, పునర్వసు: ఉ. 8.46, వర్జ్యం: సా. 4.11 మొదలు 5.39 వరకు.

బాలకాండం
యామినీలపద్మనాభస్వామి

7 వ సర్గ

పీరాళ్ళ నియలోర్వాలో
రాజశ్రేష్ఠ మనుష్యులా:
ఉపినాం రక్షితారశ్చ
నిత్యం విష్ణువాసినామ్ 12

శత్రువులను జయించుటములో తిరుగు లేని పరాక్రమము, మనసు తలత్తకుండా చేయుదములో తగిన ఉత్సాహమూ కలవారు. రాజనీతిని తెలుసుకుని సమయానుసారంగా దానిని సమర్పుతారు. రాష్ట్రంలోను, రాజధానులోనూ నివసిస్తూన్న పవిత్రులైనట్టి సర్వ సదుపాయాలూ సమకూర్చి సంరక్షిస్తూ వుంటారు.

బ్రహ్మక్షత్ర మహాయంత
స్త్రీ కోశం సమర్పారయన్
మహర్షిణ్ణపిండా స్త్రీంప్రేష్ట
పురుషుస్త్రి జలాబలమ్ 13

బ్రాహ్మణులనూ, క్షత్రియులనూతాళ్చలేలుంటా బాధించి పాలి పొమ్ము అనూరించడమనేది దీనిధర్మ మంత్రులు తెలియుదు. లోపిదొర్కు, దోషము నిలు మీరిపడ్తే పశ్చాత్తాపం, సామాన్యపైనపడితే అన్యాంగానూ శిక్షిస్తూ సమసరించి శిక్షిస్తూ ఉంటారు. ఆ విధంగా కోశాగారానికి రాబడి కలిగిస్తారు.

(బ్రాహ్మణ క్షత్రియానికి ఏ విధంగానూ హాని కలగని విధంగా రక్షణ కల్పిస్తారని ఒక వ్యాఖ్యాత అభిప్రాయం. అది సమంచితంగానే వున్నది. అది త్రేతాయుగం కనుక ఆ మాట వెల్లుతుంది.)

శుచినా మేక బుద్ధినా
సర్వేషాం సంప్రజాపరాం
నాసీత్పురే హా రాష్ట్రేనా
మ్రుషావాది నరః క్వచిత్ 14

సత్ప్రవర్తనులు, ఏకపత్నీవ్రతులూ అయిన రాజ్యపాలకం త్రిప్పుతూన్న ఆ మంత్రుల సర్వవేక్షణలో రాష్ట్రంలోగాని, రాజధానిలోగాని అసత్యవాది అయిన మానవు డొక్కడున్నా లేదు.

|సశేషం|

మాడూరిసమస్య

రాజవొమ్మంగి బడి

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మా పైస్కూలు కట్టడం కప్పునాన పిన్న కారుతుంది. క్లాసులు జరగటం లేదు.

మ. ఆర్. సి. బుమాల్, 9వ క్లాసు, లాలుపస్కూలు, యిల్లపరం తాలూకా, తూ. గో. జి.

మరడం తపాలా ఆఫీసు

మా వూరి తపాలా ఆఫీసు కనుమర్కొ నడం కష్టం.

పల్లంటి శ్రీనివాసరావు, పి. రామస్వామి కుమారుడు, మరడం పోస్టు, గజపతినగరం తాలూకా, విశాఖ జిల్లా.

మైదానం కొరత

మా వూరి ఉన్నత పాఠశాలకి సరియైన మైదానం లేదు.

యస్. రాంరెడ్డి, భూపిమిట్ట పోస్టు, పరూ సుద్దూరు, జనగామ్ తాలూకా, వరంగల్ జిల్లా.

ఆరోగ్యసూత్రాలు

మనవైద్య విధానాలు—2

గత వారంలో మన వైద్య విధానాలను గురించి కొంతవరకు తెలియచేశాడు.

వైద్య విధానాలను గురించి ఇంత వివరంగా అందరూ తెలుసుకోవలసిన అవసరము ఏమున్నది? అని మీరనుకోవచ్చును!

మనదేశ కాల పరిస్థితుల దృష్ట్యా ఇరా కొన్ని సంగతులు, ముఖ్యంగా సామాన్య ప్రజలకు సంబంధించిన కనీస సదుపాయాలు వాటిని ప్రభుత్వం అందజేసే విధానం, అలా చేయటంలో గల లోటు పాట్లు తెలుసుకోవటం చాలా అవసరం.

సాధారణంగా ప్రతి మనిషి తను చేసేదీ అనుకొన్నది మాత్రమే సరి అయినదని, ఇతరులు చేసేవి చెప్పేవి తప్పని భావించటం సహజమే కదా! అలాగే అధికారులు ప్రజల కొరకు ప్రజల ధనంతో కొన్ని నిర్ణయాలు చేస్తూ ఉన్నప్పుడు— అవి తమ బాగోగులకు తోడ్పడవని ప్రజలు భావిస్తే, వాటిని వెలుగులోకి తేవటం అందరి కర్తవ్యం అని చేరే తెలియజేయాలా? నియమాలు, రెగ్యులేషన్స్, చట్టం, అనేవి మనుషుల కొరకు మనుషులచే ఏర్పరచ బడినవికాని, వీటి కొరకు మనుషులు సృష్టింపబడలేదుగా! అందువల్ల తమ బాగోగుల విషయంలో ప్రజలు తగినంత శ్రద్ధ వహించాలి.

వైద్య సదుపాయాలు, ఆహారం, తగినంత ఆర్థిక సమృద్ధి, తర్వాత అందరికీ కావలసినవే కదా! అందువలన, ప్రజలు ఆహారం, ధనం, సంపాదించటానికి ఎంత ప్రయాసపడతారో అదే విధంగా వైద్య సదుపాయాలు తమకు తమ కుటుంబానికి సమకూరటానికి కూడా పాటు పడవలసి వుంటుంది.

వైద్య విద్య— సాధారణ ప్రజల అవసరాలకు అనుగుణ్యంగా వుండాలని— వా వాడనుకుంటే! మన దేశంలో ఉన్న వ్యాధులు, అవసర వ్యవహారాల దృష్ట్యా, వైద్య విధానంలో చాలా మార్పులు చేయవలసి వుంటుంది.

ప్రస్తుతం తమ పిల్లలను వైద్యవిద్యలో ప్రవేశ పెట్టడం వల్ల, తమ పోదా పెరిగిందనీ, లేదా కట్న రాబడులు ఎక్కువగా వస్తాయనీ, తల్లిదండ్రులు ఆలోచించటం జరుగుటం అందరికీ తెలిసిందే కదా? కాని ఎంతమంది విద్యార్థులు— తల్లిదండ్రులూ నిజంగా, కార్యరూపేణా సామాన్య ప్రజలకు నిరంతరంగా సేవచేయబూనితే తమ విద్యను వినియోగిస్తారో అందరికీ విదితమే!

ఏ మార్పులు రావాలి?

ఈ రెండు వారాలలో వ్రాసిన పరిస్థితులు చూస్తే — మనకు రావలసినంత మేరకు వైద్య సదుపాయాలు సమకూరాలంటే కొన్ని ప్రశ్నలు మన మెదడులో ఉదయిస్తాయి.

కాల పరిమితి— ఇంతవరకూ ఉన్నట్లుగా 5, 6 సంవత్సరములు వుండాలా? వైద్య విద్య బోధన, సిద్ధాంతాలలో వుండాలా— లేక పల్లె ప్రాంతాలలోనా? డాక్టర్లను ముందుగా చేర్చుకునే సమయంలో దానిలో ప్రవేశానికి, ప్రస్తుతం ఉన్న కనీస విద్య, (క్వాలిఫికేషన్) అవసరమా?

బోధన విషయాలు ప్రస్తుతం ఉన్నట్లుగానే వుండాలా? లేక నిత్యావసరాలకు లోబడని వాటిని తీసివేయాలా?

అలాగే వైద్యేతరులు (నర్సులు, సానిటరీ ఇన్‌స్పెక్టర్‌లు మొదలయిన వారు)— వారి విద్యా విధానంలో కూడా రావలసిన మార్పులను గురించి కొన్ని ముఖ్య నిర్ణయాలు, మార్పులు అవసరం.

ఇలా— పైన చెప్పిన వాటిని పరిశీలించాలంటే, ఇంకా చెపితే, అమలు పరచాలంటే దాదాపు వైద్య విద్యాలోకంలో విప్లవం లేదనీనట్టే అనటంలో సందేహం లేదు. కాని మార్పులు అవసరమని తోస్తే వాటిని అమలు జరుపటానికి— అందరూ తోడ్పడాలి! ఇలా ముఖ్య నిర్ణయాలు అవసరమయినప్పుడు కీలక స్థానంలో ఉన్న అధికారులకు, రాజకీయ వాదులకు— అందరూ ఎదురు చూస్తున్న "గుండె మార్పిడి" అవసరమనటంలో— అతిశయోక్తి లేదుకదా!

— డా. కె. వెంకటేశ్వరరావు

చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి కావాలి!

ఆర్యా, 21.11.74 తేది 'ఆంధ్రపత్రిక'లో శ్రీ అంక సూర్యనారాయణ శర్మ (బందరు) గారి లేఖలో చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ప్రభుత్వం సహాయం చేయకూడదనే అభిప్రాయం వెలిబుచ్చారు!

ఈనాడు దేశంలో ఎంతోమంది ప్రజలు చలనచిత్ర పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు! ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహింపజేస్తే కొంత నిరుద్యోగ సమస్య కూడా నిర్మూలం గలదని శ్రీ శర్మగారు గమనించాలి!

ఎం.జి. మూర్తి, (కరస్పాండెంట్), ఎ. ఎస్. ఆర్. ఫిలిం ఫాన్స్ అసోసియేషన్, కంచరపాలెం, విశాఖపట్నం, 530008.

నిధుల వినియోగం

ఆర్యా, తెలుగు లిపిలో, తెలుగు అనువాదాలు, వ్యాఖ్యలలో పురాణాది గ్రంథాలని పునర్ముద్రించే బాధ్యతని ప్రభుత్వంవారు స్వీకరించితే బాగా వుంటుంది. ఈ సందర్భంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహాయం అవసరం. దేవస్థానం నిధులని "శాశ్వత" విషయాలకొసం కాక "ధార్మిక" విషయాలకి వినియోగించాలి.

దర్భా రామబ్రహ్మం, అద్వైతేలు, పెద్దాపురం, తూ. గో. జి.

ప్రజలకి మేలు

ఆర్యా, ప్రభుత్వం ఈనాడు అమలు పరిస్తున్న ద్విరద్ద విధానాన్ని విడనాడితానే వొక డిపోలు నడిపితే ఉద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. ప్రజలకి మేలు కలుగుతుంది. నేటి విధానం వలన కొందరు వ్యాపారులు, అధికారులు మాత్రం ధనవంతులు కాగలిగే అవకాశం వుంది.

బల్లిపల్లి సుబ్బారావు, హిందీ పండితుడు, బి. వి. హైస్కూలు, జరుగుమల్లి పయూ టంగుటూరు, ప్ర. జి.

మానవ మేధస్సు

ఆర్యా, చరాచర సృష్టి యంతయూ భగవంతుడున్నాడని చెబుతూ, సర్వ ప్రాణిజాలం యొక్క ఆకలిదప్పులు ఒకటేనని విషయాన్ని కల్గెదురుగా కనిపిస్తున్నా గుర్తింపని 'ఆస్తికత'లో పరమార్థం ఏమిటి? మతం, దైవ చింతన విశ్వంలో మానవుని ప్రాధాన్యతను గుర్తింపక, కేవలం ఒక కీలుబొమ్మగా, నిర్నిమిత్తమాత్రుడుగా, చైతన్యరహితుడుగా, జడపదార్థంగాచిత్రీకరించడంవల్ల విశ్వాంతరాత్మమైన భగవంతునినే వంచనకలిగిస్తున్నట్లు అవుతుంది. సైన్సు— ఆధునిక ముంబయిన వివిధ విజ్ఞాన పరిశోధనం (రిసెర్చి)— వల్ల—మానవుని చేతిలో ఒక మహాయంత్రంలోని ఒక మరగా మాత్రమే పరిగణించడం మానవకల్యాణానికి నిఘాతకరమవుతుంది. ఎప్పటికైనా అత్యంత లక్షణికమైన పరికరం 'మానవ మేధస్సుగా' గుర్తించి, అట్టి మానవుని ప్రాముఖ్యతను విస్మరించక, ఎలాంటి పరిశోధనలు, సాధనాలు కూడా మానవుని సుఖసుఖాలనాధారంగా తొంగించుటకు దోహదమగునవి. ఇందులకు భిన్నంగా వచ్చే రెండు దృక్పథాలూ మానవ శ్రేయస్సుకు హానికరములే.

డా. వి. ఎస్. శాస్త్రి, నందికొట్కూరు పి. బి.

లోపాలు

ఆర్యా, జంటనగరాల్లో లంచగొండి కార్యకర్తలపై అధికారులు వుండిన పక్షాన, ప్రకాశంజిల్లాలో మాత్రమే పల్లెలలో సహా అమలుపరచబడుతోంది.

తాలూకా కేంద్రములలో ఎ,బి,సి,డి, అను నాలుగు విధములైన కార్డులు ఇవ్వబడి, అందు 'బి, సి, డి' కార్డులకు బియ్యము ఇవ్వబడుచుండగా, పల్లెలలో "ఏ, బి, సి" అను మూడు రకముల కార్డులను మాత్రమే బట్వాడా చేసి, "ఎ, బి" కార్డులకు బొత్తుగా బియ్యం ఇవ్వకుండుట శోచనీయం. పంచదార కూడా, తాలూకా కేంద్రములలోనుండు కార్డులకిచ్చినదానిలో సగము కూడ పల్లెలలో ఇవ్వబడుటలేదు.

తాలూకా కేంద్రములో నివసించువారికి, పల్లెలలో నివసించువారికి మధ్య తారతమ్యము చూపుట, ప్రభుత్వ సామ్యవాద సమసమాజ స్థాపనోద్దేశమునకు పూర్తి విరుద్ధం.

అందుచేత వెంటనే ఆహారశాఖా మాత్యులు, జిల్లా అధికారులు బియ్యం, పంచదార కోటాలను పల్లెలలోని కార్డుల కిమ్మటకు ఉత్తర్వులు జారీచేసి, ప్రజల ఆందోళన మాన్పించడం మంచిది.

జొన్నలగడ్డ వీరరాఘవయ్య, చంద్రశేఖరపురం, కనిగిరి తాలూకా, ప్ర. జి.

రాశులు

2-12-1974 సోమవారం

శ్రీ నం. 1896 మార్గశిరమాసం 11

* మేషం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభించగలవు.
* వృషభం:— రాబడిసరి ఇబ్బంది అందుతుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి.
* మిథునం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం అభివృద్ధిగలదు.
* కర్కాటకం:— ఉద్యోగంలో ప్రమాదకలుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్య భారం పెరుగుతుంది.
* సింహం:— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.
* కన్య:— ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి.
* తులం:— అనుకూలమైన సమాచారం అందుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.
* వృశ్చికం:— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వృత్తిలో శ్రమకు గురికాగలరు.
* ధనుస్సు— ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. మీ ఆలోచనలు ఫలించగలవు.
* మకరం:— వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. కోర్టు వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది.
* కుంభం:— సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.
* మీనం:— అన్ని వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా వుంటుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి.

— మహేష్

చిత్ర విచిత్రం

కళను వృత్తిగా ధరించిన కళాధర్!

చిత్ర నిర్మాణంలో అతి ముఖ్యమైన శాఖ ఆర్టు అన్నది అందరికీ తెలుసు. ఈ శాఖను నిర్వహించే వ్యక్తి నిష్ణాతుడై ఉండాలి. లేనిపోని సెట్టు నిర్మాణం, కాస్ట్యూమ్స్ ఎంపిక ఒక్క వ్యాయం జరగక, అడ్డగోలు ఘటన రాని పోవచ్చు. ఈ శాఖాధికారికి కథ తెలియాలి. ప్రతిపాత్ర స్వరూపం, స్వభావం తెలియాలి. అలాంటప్పుడే ఆర్టు శాఖకు పేరువస్తుంది.

పైన పేర్కొన్న లక్షణ సంపన్నులను ఆర్టు డైరెక్టరుగా నియమిస్తారు. ఈయన పేరు కళాధర్. మద్రాసు పత్రికా కళా దర్శకులలో ప్రముఖులు. వీరు యిప్పటివారా? ఎస్. వి. ప్రసాద్‌గారి "గృహ ప్రవేశం" మొదటి చిత్రమని తెలిసింది. ఇప్పటికి నాలుగు పదుల చిత్రాలకు కళాదర్శకుడి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగు ఇంజనీర్ వారి కార్యాలయము,
ఏ డబ్ల్యు. యస్. సర్కిల్, హైదరాబాద్, ఏ.పి.

టెండరు నోటీసు నం. 4 74 తేది 14—11—74

ఈ క్రింద తెలుపబడిన పనులకు ఆయా డివిజనులకుచెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లచే రిజిస్టర్డుకాబడిన కంట్రాక్టరు మరియు గుర్తింపబడిన ఫారములనుండి సీలువేసిన టెండర్లు స్వీకరింపబడును.

టెండరు షెడ్యూళ్ళు 1—12—1974 నుండి 8—12—74 వరకు ప్రతి పనికి దిగువ వరుసగా చూపబడిన ఖరీదును చెల్లించి ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, పి.డబ్ల్యు.ఎస్. డివిజను నుండి పొందవచ్చును.

టెండరు షెడ్యూళ్ళు పి. డబ్ల్యు. ఎస్. డివిజనులకుచెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయమునకు తేది 10—12—1974 నాడు మధ్యాహ్నం 3 గం. లోపల చేరవలెను.

టెండర్లు 10—12—74 మధ్యాహ్నం 3 30 గం. లకు హాజరయిన టెండరర్ల సమక్షంలో లేదా అప్పటికి హాజరయిన వారి విజ్ఞప్తుల సమక్షంలో తెరువబడును. యితర వివరములకు ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీరు (పి. డబ్ల్యు. ఎస్.) హైదరాబాదు, లేదా పి. డబ్ల్యు. ఎస్. డివిజనులకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయములనుండి పని చేయు వేళలనుండి పొందవచ్చును.

క్రమ నెం.	పని పేరు	టెండరు షెడ్యూళ్ళకు ఖరీదు	డిపాజిట్	టెండరు డిపాజిట్ (సెలవు)	పూర్తి చేయు కాలము
		రు.	రు. పై.	రు.	
1.	విశాఖపట్నం జిల్లా పాయకరావు పేట వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు 3.66 మీటర్ల వ్యాసముగల ఇన్‌ఫిల్ట్రేషన్ బావి నిర్మించుట.	10	0.40	450	3 నెలలు ఎల్.ఎస్
2	విశాఖపట్నంజిల్లా, పాయకరావు పేట వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 3.66 మీటర్ల వ్యాసం లోపైచలి కలక్షన్ వెల్ — కమ్. పంపు హౌస్ నిర్మించుట.	10	0.40	750	4 నెలలు ఎల్.ఎస్
3.	విశాఖపట్టణంజిల్లా, పాయకరావు పేటవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 1,78,000 లీటర్ల పరిమాణముగల ఆర్. సి. సి., పి.హెచ్. ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	1.950	6	నెలలు ఎల్.ఎస్
4.	విశాఖ జిల్లా ఎలమంచిలి వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 3.66 మీటర్ల వ్యాసము, సుమారు 10.50 మీటర్ల లోతుగల ఇన్‌ఫిల్ట్రేషన్ బావి నిర్మించుట.	10	0.40	425	3 నెలలు ఎల్.ఎస్
5.	వైజాగ్‌జిల్లా, ఎలమంచిలి వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 3.66 మీటర్ల వ్యాసముగల కలక్షన్ — కమ్ — పంపుహౌస్‌ను నిర్మించుట.	10	0 40	600	4 నెలలు ఎల్.ఎస్
6.	వైజాగ్‌జిలా, ఎలమంచిలి వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 1,78,000 లీటర్ కెపాసిటీగల జి. ఎల్. ఎస్. ఆర్.ను నిర్మించుట	10	0.40	1000	4నెలలు ఎల్.ఎస్
7.	విశాఖజిలా, ఎలమంచిలి వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద కొత్తపాలెంవద్ద 22,200 లీటర్ల కెపాసిటీగల ఆర్.సి.సి., పి.హెచ్. ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	425	6 నెలలు ఎల్.ఎస్
8.	వైజాగ్ జిలా ఎలమంచిలి వద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద సామలింగపాలెం వద్ద 66,800 లీటర్ కెపాసిటీ గల ఆర్. సి. సి. పి.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	975	6 నెలలు ఎల్.ఎస్
9	పశ్చిమగోదావరిజిలా ఆచంటవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 1,78,000 లీటర్ కెపాసిటీగల ఆర్.సి.సి., పి.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	2000	6నెలలు ఎల్.ఎస్
10	పశ్చిమగోదావరిజిలా ఆచంటవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము క్రింద 3.05 × 3.66 మీటర్ పంపు షెడ్డు నిర్మించుట.	10	0.40	250	3 నెలలు ఎల్.ఎస్
	సంతకట్లు డివిజను				
11	గుంటూరుజిల్లా, లాంపిచెర్లవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు 89,200 లీటర్ ఆర్. సి. సి. పి.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	1000	6నెలలు ఎల్.ఎస్
12	గుంటూరుజిలా, లాంపిచెర్లవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు 9.14 మీటర్ల వ్యాసము మరియు 15.24 మీటర్ల లోతుగల వోపెన్ వెల్ నిర్మించుట.	10	0.40	1250	5నెలలు ఎల్.ఎస్
13	గుంటూరుజిల్లా, లాంపిచెర్లవద్ద పి. డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు 3.05 మీ. × 3.66 మీటర్ వరకు పంపుహౌస్ నిర్మించుట.	10	0.40	118	3 నెలలు ఎల్.ఎస్
14	నెల్లూరుజిల్లా, పులివెందుల వద్ద పి.డబ్ల్యు ఎస్. స్కీము కొరకు 1,78,000 లీటర్ కెపాసిటీగల ఆర్. సి. సి. పి.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	1000	6నెలలు ఎల్.ఎస్
15	నెల్లూరుజిల్లా, పులివెందుల వద్ద పి.డబ్ల్యు ఎస్. స్కీము కొరకు 9.14మీటర్ల వ్యాసము మరియు 15.24మీటర్ లోతుగల వోపెన్ వెల్ నిర్మించుట.	10	0.40	1250	5నెలలు ఎల్.ఎస్
16	నెల్లూరుజిల్లా, పులివెందుల వద్ద పి.డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు 3.05 × 3.66 మీటర్ పంపుహౌస్ నిర్మించుట.	10	0.40	113	3 నెలలు ఎల్.ఎస్
	నిజామాబాదు డివిజను				
17	నిజామాబాద్‌జిల్లా, అర్మూర్ పేటవద్ద 89,200 లీటర్ల కెపాసిటీ గల ఆర్.సి.సి. పి.హెచ్.ఎస్.ఆర్.ను నిర్మించుట.	10	0.40	985	6 నెలలు ఎల్.ఎస్
18.	నిజామాబాద్‌జిల్లా, అర్మూర్ పేటవద్ద ఎ. డబ్ల్యు. ఎస్. స్కీము కొరకు ఎక్సవేటర్ లోపైపు 4.58మీటర్ల వ్యాసము మరియు పైపైపు 5.80 మీటర్ వ్యాసము ఓ— పంపు హౌస్ నిర్మించుట.	10	0.40	1425	6నెలలు ఎల్.ఎస్

సూపరింటెండింగు ఇంజనీరు
(ఫ్రీడ్రైడ్ వాటర్ సప్లయి (పి. ఆర్.),
హైదరాబాద్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

మిషనరి

"మోడి" దిగుమతి నమూనా లేతులు, డ్రిల్లింగులు, షెడ్లు, బాక్సులు, గ్రైండర్లు, పాలిషర్లు, మోటార్లు, చిన్న షిరింగులు అర్క్‌వెల్డింగ్ సెట్లు, స్పాట్‌వెల్డర్లు, కంప్రెసర్స్, స్ప్రేయర్లు, సామిల్స్ కొనండి. ఇష్టిన ఇండియా యంచంతయా నేల సంస్థలో యంత్రములు పనిచేయుచున్నాయి. అయిదు యేండ్ల హామీనా, తక్కువ ధరలు, మా షో రూమునకు విచ్చేయండి. సంప్రదించండి. స్పేర్ పార్ట్స్ విధానము కూడా వెంటనే యేర్పాటు చేయగలము. మోడి 28E/7, పోస్టు ఆఫీసు వీధి, మద్రాసు—1

ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా మండపేట జాన్ రస్తులున్ను నాకు భర్తగారున్ను, నా మైనరు కుమార్లు 1. దంటువెంకటసత్యనారాయణకృష్ణ రాజురవికుమార్ శ్రీనివాస్, 2. దుర్గానరరాజా శ్రీనివాస్‌గార్లకుతండ్రిగారున్ను అయిన దంటు వెంకట సూర్యనారాయణగారు 4నూసములై చనిపోయినారు. ఆయనకు లోకులవల్ల బాకీలు రావలసియున్నవి. నదరు సూర్యగార్కి లోకులు ఇవ్వవలసిన బాకీలు యీవత్తునాకు ఇవ్వవలెను. నాభర్తగారి అస్తితో ఆయన తమ్ముడు దంటు శ్రీరామమూర్తిగార్కి ఎట్టివిధమయిన సంబంధములేదు అని ఇందుమూలముగా బాకీదార్లకు తెలియజేయదమైనది. —దంటు వరలక్ష్మి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం—ఆటవీశాఖ

ఏలూరు ఫారెస్టు డివిజనులోని ఓడి ఆకులు మొదలగునవి తేది 4.12.74 తేదిన ఉదయం 11 గంటలనుండి ఏలూరు జిల్లా ఫారెస్టు ఆఫీసునందు బహిరంగముగా వేలము చేయబడును. వేలము వివరములు ఏలూరు జిల్లా ఆటవీ శాఖాధికారి వారి కార్యాలయము నందు ఆఫీసు పనిచేయు వేళలందు పొందగలరు.

(సం) జి. మదారశ రెడ్డి,
జిల్లా ఆటవీశాఖాధికారి, ఏలూరు.

వేలం ప్రకటన

పుళ్ళారావు దర్మచంద్ జైన్, పాస్ట్‌బ్రోకర్ పోస్టాఫీసు వీధి, రేణిగుంట, లైసెన్స్ నెం. 16618/67 వీరివద్ద కుదువ వుంచిన నగలు వాయిదా పోయినప్పటికిన్ని వారము తీసుకొనిపోని కుదువ నగలను రేణిగుంట పోస్టాఫీసు వీధి నెం. 4/64 అంగడివద్ద 21.12.74 తేదిన ఉదయం 10గంటలనుండి వాచే బహిరంగముగా వేలం చేయబడును. నటకల శ్రీరాములు కెట్టి ప్రభుత్వము అనుమతించిన యేజంటారు నెం. 12.6.144 బజారువీధి, చిత్తూరు.

విశాఖపట్నంపోర్ట్‌ట్రస్ట్

టెండరు నోటీసు

"పోర్టు ప్రాంతము నందుగల వివిధ ప్రాంతములోని కాలరీలకు నీటి సరఫరా నిరంతరము యేర్పాటు చేయుటకై ఐ.ఒ.డబ్ల్యు. ఆఫీసువద్ద 20,000 గాలనుల వోవర్‌హెడ్ వాటర్ టాంక్ నిర్మించు" పనికి నిర్ణీత ఫారములో సీలువేసిన టెండరు కోరబడుచున్నది. ఎస్టిమేటు విలువ రూ. 34,334. సదరు టెండర్లు తేది 20—12—74నాడు సా. 3. గం. వరకు చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టుట్రస్టు వారివే అందుకొనబడును. టెండర్లు లదే దినమున సా. 3.05 గం.లకు టెండరు కమిటీవే, అప్పటి హాజరైయున్న టెండరర్ల సమక్షమున తెరువబడును.

(2) టెండరు ఫారములు మరియు స్పెసిఫికేషన్‌లకొరకై సెట్టుకి రు. 10/— (పది రూపాయలు మాత్రము) లొకముగా ఫైనాన్షియల్ అడ్వైజర్ & చీఫ్ అక్కౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు (రెవిన్యూ ఎర్నింగు సెక్షన్) వారికి పని దినములలో యేనాడైనా చెల్లించవలెను. అట్టు లొకముగా ఫైనాన్షియల్ అడ్వైజర్ చీఫ్ అక్కౌంట్సు ఆఫీసరుకు చెల్లించి పొందిన రసీదును టెండరు ఫారములు వగైరాలు పొందుటకై పంపు దరఖాస్తులతో బతపరచి చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టు ట్రస్టువారికి పంపవలెను. దరఖాస్తునందు (i) ఏ పని నిమిత్తము కొయ్యుము దీపాజిట్ చేసినది. (ii) టెండరు పెట్టుటను ఉద్దేశముగల కంట్రాక్టర్లరుపేరు. మరియు (iii) అతని చిరునామాలను స్పష్టముగా గుర్తింపవలెను.

(3) టెండరు ఫారముల ఖరీదును ఎం.ఒ. రూపములో పంపగోరినయెడల ఎం. ఒ. కూపన్ పై ఏ టెండరు ఫారములు కావలసినది స్పష్టముగా వ్రాయవలెను. అట్టు సరియైన విధములు లేనియెడల టెండరు పత్రములు యివ్వబడవు. దానికి పోర్టు ట్రస్టు ఏమాత్రం బాధ్యతవహించదు.

(4) టెండర్లు తెరువబడుటను విజ్ఞప్తించిన తేదీనాడు టెండరు పత్రములు ఇవ్వబడవు.

(5) ఆసక్తి గల టెండరర్లు వారుగత 3 యేండ్ల కాలములో రూ. 35,000 విలువకు తక్కువకాకుండా దీనికి సమానమైన పని చేసియున్నట్లు విదర్శనము చూపవలెను. ఈ విషయము కూడా దరఖాస్తు ఫారములో కూడా తప్పక పంపవలెను. అట్టు పంపనియెడల టెండరుపత్రములు ఇవ్వబడవు. పంపిన సొమ్ము తిరిగి యివ్వబడదు.

(6) పై విషయములన్నియు పున్నప్పటికి ఏకారణములు తెలుపకనే ఏపార్టీకైనా టెండరు పత్రములు జారీచేయకుండుటకైన అధికారములు చీఫ్ ఇంజనీర్ రిజర్వుచేసికొనియున్నారు.

చీఫ్ ఇంజనీర్.

ఆర్థిక ప్రగతికి అణుశక్తి ఆవశ్యకత: భారత్, సూడాన్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 1: అన్ని దేశాలు ఒకవేళ అయితే లోపల శీఘ్రగతిలో ఆర్థిక ప్రగతి సాధించటానికి అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకై అభివృద్ధి చేయాలని భారత్ సూడాన్ దేశాలు అంగీకరించాయి.

సూడాన్ అధ్యక్షుడు నిమేరీ భారత్‌లో పర్యటిస్తూ ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు. అణుశక్తి అనేది అంతరం బారి అయిన సంయుక్త ప్రకటనలో పై విషయం పేర్కొన్నారు. అణ్వాయుధాలను పూర్తిగా నిషేధించాలనీ, ప్రపంచంలో గల అణ్వస్త్రాల విల్లలను ధ్వంసం చేయాలనీ భారత్ చేస్తున్న వాదనను సూడాన్ అంగీకరించింది.

—:o:—

అటవీ సంపద

(1 వ పేజీ తరువాయి)

మంత్రి హితవు చెప్పారు.

ఆటవీ శాఖ ప్రధానాధికారి శ్రీ పి. ఎస్. రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని, మన్య ప్రాంతాల్లో దాదాపు 10 వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకానికి అవకాశం వుందనీ దానివల్ల 2500 గిరిజన కుటుంబాలకు ఉపాధి లభిస్తుందనీ అన్నారు. ఆటవీ సంపద ఆధారంగా పార్టికిల్ బోర్డు కర్మాగారం ఏర్పడుతున్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు.

పటంచెరువు వద్ద పార్టికల్ బోర్డు కర్మాగారం స్థాపనకి రు. 4.5 కోట్ల వ్యయమవుతుంది. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సహాయ సంస్థ సహకారంతో శ్రీ జి. వి. కృష్ణారెడ్డి ఈ కర్మాగారం నెలకొల్పుతున్నారు. "నోవోపాన్ ఇండియా లిమిటెడ్" అనే ఈ సంస్థకి స్విట్జర్లాండ్ సంస్థ సాంకేతిక సహకారాన్ని అందజేస్తుంది.

ఇందులో తయారయే బోర్డును విదేశాలకి ఎగుమతి చేయటం ద్వారా వెయిటర్ మూడేళ్ళలోనే రు. 250 లక్షల విలువగల విదేశమారకద్రవ్యం లభిస్తుంది. 300 మందికి ఉపాధి లభిస్తుంది. ఆటవీ ప్రాంతంలో వెయిటరుకి కర్రకొట్టే పనులలో ఉపాధి దొరుకుతుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం విలేకర సమర్పిస్తూ, 1975 ఏప్రిల్ నాటికి ఈ కర్మాగారంలో ప్లైవుడ్ వుత్పత్తి ప్రారంభం కాగలదని అన్నారు. 5వ పంచవర్ష ప్రణాళికలో తమ సంస్థ రాష్ట్రంలో 85 మధ్యతరహా, భారీ పరిశ్రమలని నెలకొల్పడానికి, రు. 327 కోట్ల, ఖర్చుకాగల పథకం రూపొందించిందని ఆయన వివరించారు.

ఈ ఉత్సవానికి రాష్ట్ర మంత్రులు శ్రీ పి. నరసారెడ్డి, శ్రీ చల్లా సుబ్బారాయుడు, శ్రీ ఆనెం వెంకటరెడ్డి, శ్రీ దామోదరం మునుస్వామి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్, పలువురు అధికార, అనధికార ప్రముఖులు హాజరయినారు.

శ్రీ జి. వి. కృష్ణారెడ్డి వందన సమర్పణ చేశారు.

బిజూపట్నాయక్ కుమారుడు అరెస్టు

న్యూఢిల్లీ, డిసెంబరు 1: ఉత్కళ కాంగ్రెసు నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ కుమారుడు ప్రేమ్‌ప్రకాశ్ పట్నాయక్ యింటెపై అధికారులు దాడి జరిపి అతడిని అరెస్టు చేశారు. ఆయన యింటిలో 368 విదేశీ మద్యం సీసాలు, కొన్ని పెట్టెల విదేశీ బీర్ సీసాలు దొరికాయి.

సముద్ర తీరంగల అన్ని రాష్ట్రాల్లో రేవులు: తిరుపతి ప్రకటన

లక్నో, డిసెంబరు 1: వచ్చే అయిదు సంవత్సరాలలో సముద్ర తీరంగల ప్రతి రాష్ట్రంలోను ఒక రేవును ఏర్పాటు చేయాలని, విశాఖపట్నంరేవుతో సహా ఇప్పుడున్న పెద్ద రేవులలోని యంత్ర సామగ్రిని అభివృద్ధి చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు కేంద్ర రవాణా నౌకాయాన మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నిన్న యిచ్చట విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

కలకత్తా సమీపంలోగల హల్దియా రేవు దేశంలోకెల్లా అతి పెద్దదైన రేవుగా రూపొంది, అక్కడ నౌకల నుండి సరుకు దించటానికి, ఎత్తటానికి అవసరమైన బ్రహ్మాండమైన క్రేన్‌లు ఏర్పాటు అవుతాయని గూడా శ్రీ త్రిపాఠీ తెలియజేశారు.

రేవుల అభివృద్ధికి 300 కోట్ల రూపాయలను ఖర్చు చేయాలని కేంద్రం నిర్ణయించిందని ఆయన చెబుతూ అభివృద్ధి చేయాలన్న రేవులలో హల్దియా, విశాఖపట్నం అవుటర్ హార్బర్, కొచ్చిన్, గోవా నవాషేవ, మంగళూరు రేవులు వున్నాయని ఆయన వివరించారు.

దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయటానికి 40 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు ఆయన చెబుతూ దీనికై తమ మంత్రిత్వ శాఖలో కొత్త విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మితవాద శక్తుల కపటోపాయం: రాజశేఖరరెడ్డి విమర్శ

విశాఖపట్నం, డిశంబరు 1: కాంగ్రెసుతోనూ, కాంగ్రెసుకి వెలుపలా కూడా వున్న వామపక్ష ప్రజాస్వామిక శక్తుల ఐక్యసంఘటన, అటువంటి ఐక్యసంఘటనతో ఏర్పాటయ్యే ప్రభుత్వమూ మాత్రమే మితవాద శక్తుల అవుద్దర్యాన్ని ఎదుర్కొని అణచివేయగలదని, బాధిత ప్రజానీకానికి ఉపశమనం కలిగించగలదనీ, దేశాన్ని ప్రస్తుత సంక్షోభం నుంచి సముద్ధరించ గలదనీ సి. పి. ఐ. జాతీయ సమితి— నేషనల్‌కవున్సిల్— కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి ఇక్కడ ప్రకటించారు.

సి. పి. ఐ. రాష్ట్ర సమితి 13 వ మహాసభకు జాతీయ పరిస్థితి గురించి శ్రీ రాజశేఖరరెడ్డి వివేదిస్తూ, మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు ప్రభుత్వాన్ని చేజిక్కించుకొనుటకో, లేక, తమ కోర్కెలకు అనుగుణంగా తయారయేట్లు క్రమంగా శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని మితవాద పక్షం వైపు తిప్పేందుకు తొలి చర్యగానో, శ్రీ జయప్రకాశ్ సర్వోదయం పేనుకాలమునుగులో దాగొనివుంటున్నారని పేర్కొన్నారు.

అధిక ధరలు అవినీతి గురించి వాటిని ప్రజలుపుటించాలనే ఉద్దేశ్యంతో కాకుండా ప్రజలను మోసం చేసి తప్పు దారి పట్టించే నిమిత్తం, వారు వినాదాలు చేస్తున్నారని శ్రీ రాజశేఖరరెడ్డి ఆరోపణ చేశారు.

మార్చిడికై జనసంఘం దేశవ్యాప్తంగా ఆందోళనప్రారంభించగలదనికార్యవర్గం ప్రకటించింది.

శ్రీ వాజపాయి ఈ తీర్మానాన్ని ఇక్కడ పత్రికా విలేకరులకు విడుదల చేస్తూ, పరపతి బిగింపు విధానాన్ని విలాస వస్తువుల ఉత్పత్తికి మాత్రమే పరిమితం చేయాలని సూచించారు.

వ్యవసాయానికి, వినిమయ వస్తువుల ఉత్పత్తికి అధిక ప్రాధాన్యం లభించేలేదుకు పరిశ్రమలను వికేంద్రీకరించేందుకు, పెరుగుదలను ప్రోత్సహించేందుకు అనువుగా బడవ ప్రణాళిక స్వరూపాన్ని మార్చాలని తీర్మానం కోరింది.

అక్టోబరు మాసంలో టోకు ధరలు కొద్దిగా తగ్గినప్పటికి చిల్లర ధరలలో ఆ తగ్గుదల కనిపించలేదు— మళ్లీ పెరుగ వారంభించాయని తీర్మానం పేర్కొన్నది.

ఉద్యోగ సాధక కేంద్రాలలో పేర్లునమోదు చేయించుకున్న వారి వివరాల దృష్ట్యా గత ఒక్క సంవత్సరంలోనే నిరుద్యోగులసంఖ్య 28 శాతం పెరిగినట్లు వెల్లడి అవుతున్నదని తీర్మానం తెల్పింది.

పరిశ్రమలు తమ ఉత్పాదక శక్తిని వినియోగించుకోనడం రానురాను తగ్గుతున్నదనీ, చాలా ఫ్యాక్టరీలు మూడు షిఫ్టులు పని చేయడం మానీ, ఒకే షిఫ్టు పని చేస్తున్నాయనీ, డబ్బు కొరత మూలంగా టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు సర్వత్రా నిల్వలను, తీసుకోనడం లేదని జవుళి పరిశ్రమ తెల్పిందనీ తీర్మానం వివరించింది.

తమ ఉత్పత్తులకు గిరాకీ తగ్గినట్లు ప్రభుత్వ రంగం పరిశ్రమలు కూడా తెల్పినట్లనీ, కొత్త పెట్టుబడులు గణనీయంగాతగ్గినట్లనీ తీర్మానం వెల్లడించింది.

బీహార్ ఉద్యమానికి మద్దతు ఇచ్చే పార్టీల ఐక్యసంఘటన

—జనసంఘ్ సూచన

జమ్మూ, డిసెంబరు 1: బీహార్‌లో శ్రీ జయప్రకాశ్‌నారాయన్ నాయకత్వాన కొనసాగుతున్న ఉద్యమంలో పాల్గొంటున్న పార్టీలన్నీ పార్లమెంటులో సమైక్య బ్లాక్‌ను ఏర్పాటు చేసుకోవాలని జనసంఘం కార్యవర్గం విస్తృత విజ్ఞప్తి చేసింది.

ఈ సందర్భంలో చొరవ తీసుకుని ఇతర పార్టీలతోనూ, ఉద్యమానికి మద్దతు ఇస్తున్న ఇండిపెండెంట్ ఎం. పి. ల తోనూ సమాలోచనలు జరిపేందుకు పార్లమెంటులోని జనసంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్‌కి కార్యవర్గం అధికారం ఇచ్చింది.

అవినీతి, సాంఘిక ఆర్థిక వ్యత్యాసాలు, ఎన్నికలలో దురాచారాలు, దమనకాండలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఉద్యమాన్ని పార్లమెంటరీ స్థాయిలో కూడా గట్టిగా సమర్థించవలసి ఉంటుందని కార్యవర్గం తీర్మానంలో పేర్కొన్నది.

ఎన్నికల వ్యూహం

గుజరాత్ శాసనసభకు, లోక్‌సభకు జరుగుతున్న ఎన్నికలలో ప్రతిపక్షాలు తమలో తాము పోటీలు పడినట్లు దుబారా చేసుకోకుండా సి. పి. ఐ— కాంగ్రెసు కూటమిలో ముఖాముఖి పోటీ చేసేట్లు చేయడానికి జనసంఘం కృషి చేస్తుందని శ్రీ వాజపాయ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు చెప్పారు.

ఇతర ప్రతిపక్షాల సహకారం లేనిచో బహుముఖ పోటీలను నివారించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

గుజరాత్ శాసన సభకు జరిగే ఎన్నికలలో సంస్థా కాంగ్రెసు అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని శ్రీ మొరార్జీదేశాయ్, లోక్‌సభకు జరిగే ఎన్నికలలో భారతీయ లోక్‌దల్ అన్ని స్థానాలకు పోటీ చేస్తుందని శ్రీ చరణ్‌సింగ్ చేసిన ప్రకటనల పిల్ల ఈ సందర్భంలో కొన్ని అపోహలు ఏర్పడ్డాయని శ్రీ వాజపాయ్ తెల్పారు.

అయితే నవంబరు 25, 26 తేదీలలో శ్రీ జయప్రకాశ్‌నారాయన్ ప్రతిపక్ష నాయకులతో సమావేశం జరిపినప్పుడు శ్రీ దేశాయ్, శ్రీ చరణ్‌సింగ్ తమ వైఖరులను సవరించుకుని, సి. పి. ఐ.— కాంగ్రెసు కూటమికి వ్యతిరేకంగా బహుముఖ పోటీలు ఏర్పడకుండేందుకు సమ్మతి వ్యక్తం చేశారనీ, ఆయన వివరించారు.

గుజ్రాల్‌కు అద్వానీ ఫిర్యాదు

జనసంఘం కార్యవర్గ సమావేశానికి సంబంధించి పత్రికా విలేకరులు తమ పత్రికలకు పంపే టెలిగ్రామ్‌లను అందజేయడంలో జాప్యం జరుగుతున్నదని ఆరోపిస్తూ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ, కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్‌కు ఒక టెలిగ్రామ్ ఇచ్చారు.

ఆర్థికమాంద్యం ప్రమాదం: కార్యవర్గం హెచ్చరిక

దేశ ఆర్థిక వ్యవస్థ విషమ పరిస్థితికి దారి తీస్తున్నదనీ, అది ప్రస్తుత పరిస్థితికంటే ఎన్నో రెట్లు అధ్వాన్నంగాను, జటిలంగాను వుంటుందనీ ఇక్కడ సమావేశమవుతున్న జనసంఘం కార్యవర్గం ప్రభుత్వానికి హెచ్చరిక చేసింది.

ఆహార ధాన్యాల, తదితర నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో ఆర్థిక వ్యవస్థ మాంద్యాన్ని అప్పుడే చవి చూస్తున్నదని, ప్రభుత్వం అనుసరిస్తున్న పరపతి బిగింపు విధానమే ఇందుకు కారణమనీ కార్యవర్గం అభిప్రాయపడింది. పేరొక తీర్మానం తెల్పింది.

ఆర్థిక విధానాలను, జటిల పంచవర్ష ప్రణాళిక స్వరూపాన్ని మార్చుకొనడంద్వారా నిర్దుబాటు చర్యను తీసుకుంటే తప్ప, తీవ్రమైన ఆర్థిక మాంద్యం ఏర్పడి, భారీఎత్తున నిరుద్యోగం, లే ఆఫ్‌లు, విస్తృతంగా పరిశ్రమల మూసివేత తప్పదనీ ఆ తీర్మానం హెచ్చరించింది.

ఇంత స్పష్టంగా జరిగిస్తున్న విషయాన్ని ప్రభుత్వం గమనించి, పరిస్థితిని చక్కబరచే చర్యలు తీసుకొనక పోతే, ఆర్థిక విధానాలు

20 క్వింటాళ్ల ధాన్యం, 13 క్వింటాళ్ల బియ్యం మించిన సరుకు ప్రకటన: తమిళనాడులో ఉత్తర్వు

మద్రాసు, డిసెంబరు 1: తమిళనాడులో 20 క్వింటాళ్లకు మించి ధాన్యం, 13 క్వింటాళ్లకు మించి బియ్యంగలవారు తమ వద్ద గల సరుకును ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం నిన్న ఆదేశాలు జారీ చేసింది.

ఈ మేరకు నిన్న తమిళనాడు ధాన్యం, బియ్యం (ప్రకటన సేకరణ) ఉత్తర్వును ప్రభుత్వం వివరించింది.

ప్రభుత్వం జరుపుతున్న ధాన్యసేకరణను లింకా పటిష్టం చేయటానికి, ధాన్యం ఉత్పత్తి చేసే వారిలో మరింకా హెచ్చు నుంచి నుండి ధాన్యాన్ని సేకరించటానికి వీలుగా ఈ ఉత్తర్వును సవరించినట్లు ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

తమిళనాడులో వున్న ఆహార క్లిష్టతను తొలగించటానికి వెంటనే రెండు, మూడు లక్షల టన్నుల బియ్యాన్ని అందజేయవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నిన్న కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఈ విషయాన్ని శ్రీ కరుణానిధి నిన్న విలేకరులతో చెబుతూ మూడు లక్షల టన్నులను సరఫరా చేయలేక పోతే కొంతయినా వెంటనే సరఫరా చేయాలని యిటీవల ఢిల్లీలో తాము కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్‌ను కలుసుకున్నప్పుడు విజ్ఞప్తి చేసినట్లు ఆయన చెప్పారు. తమిళనాడుకు సహాయం చేయగలమని కేంద్ర మంత్రి చెప్పినట్లు కూడా ఆయన తెలిపారు.

రేడియో లిస్నింగ్

1963లో స్థాపితమై ఉపరిహోజనపనులలో కూడినరేడియో మెకానిక్ & విధివాలయంద ట్రయినింగ్ పొందుటకు మీ సీటురిజర్వుచేసికోండి. స్త్రీలకు ప్రత్యేకవిభాగం. వివరములకు 1రూ. ఎం.ఒ పంపండి. డైరెక్టర్, భారతీ కెలిపోస్ టెలిగ్రాఫ్ ట్రయినింగ్ కాలేజి (Govt Regd) ఏ.టి. అగ్రహారం, గుంటూరు.4

ప్రకటన

ఆంధ్రాలాటరీ "బాగ్యలక్ష్మి" 5 టికెట్లుకొనగా రిజిస్టర్ పోస్టులో రు. 6—50 లు పంపిన వారికి కంచి కామాక్షి అమ్మవారి ప్రసాదంతో పంపబడును. 100 టికెట్లు పై రు.90/—

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 1956 యాక్ట్ ఇన్సురెన్సు కార్పొరేషన్ చట్టము (ప్రకారం స్థాపింపబడింది) మద్రాసు డివిజన్ ఆఫీసు: శ్రీ ఎం. వెంకటేశ్వర్లు బీమితమయినది ది యాక్ట్ ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, మద్రాసు డివిజన్ ఆఫీసు వారికి జారీచేయబడిన 43077986 పాలసీ విషయమై ఈ నోటీసు ప్రకట

RADEUS/LIC/AS-5



జీతాల రోజు

ఈ రోజు మీరు మీ
లైఫ్ ఇన్సూరెన్సు
ప్రీమియమును
చెల్లించండి

మీ పాలసీని అమలులో ఉంచటం మీ కుటుంబము యడల మీ యొక్క కర్తవ్యం

జీతాల రోజే
మీ ప్రీమియం చెల్లించండి

ప్రభుత్వ కళాశాలల్లో ఇంగ్లీషు మీడియం తరగతులు: ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

కర్నూలు, డిసెంబరు 1: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఆదరణగా ఉండేలా ఇంగ్లీషు మీడియం తరగతులు ప్రవేశపెట్టిందని అయినా ఆంధ్రులకు ప్రధానంగా తెలుగువారు అభివృద్ధిలోకి రావాలని అన్న ప్రభుత్వ కళాశాలలోను ఇంగ్లీషు మీడియం తరగతులు ప్రవేశపెట్టనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు పేర్కొన్నారు. స్థానిక ఎ. పి. ఆర్. కళాశాలలో శ్రీ అనగాని భగవంతరావు రైతు చిత్రమును ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

రైతుల్ని చిత్రములు శ్రీ నూర్లగుంటా రామయ్య కళాశాల అధ్యక్షులు శ్రీ చిట్టిపాటి వెంకయ్యకు బహూకరించారు.

ఉత్సవ సభకు రోడ్లు భవనాల శాఖా మంత్రి శ్రీ చుమ్మపాలు వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీ మండలి సుబ్రహ్మణ్యం అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రిన్సిపాల్ శ్రీ డి. వేణుగోపాలరావు తమ నివేదిక సమర్పించారు.

శ్రీ భగవంతరావు కృషివలన ఏర్పడిన యీ కళాశాలకు ప్రభుత్వం సహాయం చేస్తుందని మంత్రి శ్రీ వెంకట్రావు అన్నారు. కేవలం ప్రభుత్వ సహాయం పైననే ఆధారపడక ప్రజలు కూడా విరాళాలు యిచ్చి తోడ్పడాలన్నారు.

కళాశాల నిర్మించేవారు వాగ్దానం చేసిన మొత్తాన్ని జమకట్టవలసిందిగా ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో చెప్పారు. ఉన్నది కళాశాలకు వసతులు సమకూర్చాలని, అందువలన కొత్త కళాశాలలు ప్రారంభించరాదన్న నిర్ణయానికి వచ్చామని ముఖ్యమంత్రి అన్నారు. ప్రయివేటు సంస్థలు అయిదు సంవత్సరములు ఇబ్బందు భరించగలిగితే అభ్యంతరంలేదన్నారు.

శ్రీ యార్లగడ్డ వెంకటసుబ్బారావు వందన సమర్పణ చేశారు.

మధ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, రోడ్లు భవనాల శాఖా మంత్రి శ్రీ చుమ్మపాలు వెంకట్రావులకు చెరుకుపల్లి వద్ద మాజీ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు, శాసన సభ్యులు శ్రీ యడం చన్నయ్య, శ్రీ వైనేని రాజగోపాలరావు, శ్రీ తుంగల రాధాకృష్ణమూర్తి ప్రభృతులు స్వాగతం చెప్పారు.

గూడవల్లి, కనగాల, భట్టిప్రోలు, మూరేపల్లి, పల్లికోన, కారుమంచి, పేరేపులలో మంత్రులకు స్వాగతం చెప్పి పూలమాలలు వేశారు.

ఇళ్ళ స్థలాల పట్టాలు

రేపల్లె, తాలూకా కార్యాలయంలో 280 కుటుంబాలకు 18 ఎకరాల నివేశన స్థలంను పట్టాలు యిచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ చెరుకుబడిన వర్గాలు ఇంట్ల, స్థలాల సమస్య రెండు మూడు సంవత్సరాలలో పరిష్కరింపచగ్గలమన్నారు.

344కుటుంబాలకు రెండులక్షలమంది పైన వేల రూపాయల మేరకు బ్యాంకు సహాయం చెక్కులరూపంలో ముఖ్యమంత్రి అందజేశారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ప్రసంగిస్తూ 389 గ్రామాలలో 1352 కుటుంబాలు రు. 86 లక్షల వ్యయంతో నివేశన స్థలాలు యిచ్చారన్నారు.

61700 సరళం భూమి, పేదలకు పట్టాలు ఇవ్వడం జరిగింది. రెండవవంటకు రు. 1.5 కోట్లు బ్యాంకుల ద్వారా ఋణ సదుపాయం సమకూర్చడం జరిగిందన్నారు.

ఉత్సవ సభకు రోడ్లు భవనాల శాఖా మంత్రి శ్రీ చుమ్మపాలు వెంకట్రావు అధ్యక్షత వహించారు.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

మెడికల్ అసోసియేషన్ భవన శంకుస్థాపన

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, పురపాలక శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు యిక్కడకు విచ్చేశారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ చల్లపల్లి సాంబశివరావు మొదలగు డాక్టరుల సమావేశములో శ్రీ జలగం వెంగళరావు రేపల్లె ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన నిర్మాణమునకు శంకుస్థాపన చేశారు (స్వ.)

—:o:—

దేశంలో ఆయుః ప్రమాణం పెరుగుదల

న్యూఢిల్లీ, డిశంబరు 1: 1961—70 దశాబ్దంలో భారత దేశంలో కొత్తగా జన్మించిన శిశువుల ఆయుఃప్రమాణం 41.89 సం. ల నుంచి 47 సం. లకు పెరిగింది. దక్షిణరాజ్యసమితి సదాశివ రెడ్డి గ్రంథం నుంచి సేకరించిన ఈ సమాచారాన్ని లోక్‌సభలో వెల్లడించారు.

షెడ్యూల్ తరగతులపై అత్యాచారాలు: ప్రధానికి ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబరు 1: షెడ్యూల్ తరగతులు, కులాలపై పెరుగుతున్న అత్యాచారాలను గురించి చర్చ జరిపేందుకు జాతీయ సమైక్యతా మండలి సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ప్రధానికి విజ్ఞప్తి చేయాలని షెడ్యూల్ తరగతులు, కులాల పార్లమెంటరీ మండలి కార్యవర్గం నిర్ణయించింది.

ఈ మండలి అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎం. సిద్దయ్య (ఎం. పి.) నిన్న యీ విషయాన్ని విలేకరులకు తెలియచేస్తూ ఈ వర్గంపై అత్యాచారాలను జరిపిన దుర్మార్గులను, మీసా నిబంధనల ప్రకారం శిక్షించటానికి వీలుగా చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరాలని కూడా గురువారం జరిగిన కార్యవర్గ సమావేశం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

ఆదాయం పన్ను చెల్లిస్తున్న రెండేళ్ళ పాప

కలకత్తా, డిసెంబరు 1: పశ్చిమ బెంగాల్‌లో రెండు సంవత్సరాల వయస్సుగల ఒక పాప ఆదాయం పన్ను చెల్లిస్తున్నట్లు, ఆపాపకు శాశ్వత నెంబరు కార్డు వున్నట్లు ఆదాయం పన్ను కమిషనర్ శ్రీ కె. శ్రీనివాసన్ నిన్న యిచ్చట విలేకరులకు తెలిపారు.

వ్యాపారి అయిన ఆ పాప తండ్రి స్వచ్ఛందంగా పన్ను 80 వేల రూపాయల విలువగల ఇంటి రసీదు వ్యాపార సహచరులు బహుమతిగా పాపకు యిచ్చారని చెప్పటంతో అధికారులు మామూలుగా ఆ పాపను ఆదాయంపన్ను చెల్లించేవారి జాబితాలలో చేర్చారు. ఆయితే తరువాత దర్యాప్తు చేయగా పాప వయస్సు ఐదుటపడిందని కమిషనర్ తెలిపారు.

వెంగళరావు పాలనలో తొలి ఏడాదిపై సదస్సు

విజయవాడ, డిశంబరు 1: శ్రీ వెంగళరావు పాలనలో తొలి ఏడాది అనే అంశంపై ఈ నెల 8 ఉదయం 10 గంటలకు రోటరీ ఆడిటోరియంలో ఒక సదస్సు "సేవా భారత్" ఆధ్వర్యాన జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు శ్రీ ఆర్.ఎస్. మూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. అధ్యక్షులు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ. మంత్రి శ్రీ ఆసిఫ్‌సాహ, జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు, శాసనసభ్యులు శ్రీ దమ్మాలపాటి రామారావు ప్రభృతులు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

'నోము' శతదినోత్సవం

విజయవాడ, డిశంబరు 1: ఎ. వి.ఎం. పిక్చర్సువారి "నోము" చిత్రం నూరు రోజుల పండుగ నేటి సాయంత్రం జైహింద్ టాకీసులో కన్నుల పండువగా జరిగింది.

ఈ సభకు శ్రీ పి. జెనర్జీ అధ్యక్షత వహించారు.

బహుమతి ప్రధానం చేసిన శ్రీ ఎన్. టి. రామారావు మాట్లాడుతూ ఒక చిత్రం విజయవంతమైతే, అది మొత్తం చలన చిత్ర పరిశ్రమదే విజయమని, పరిశ్రమలోని వారి భవిష్యత్తు దీనిపై ఆధారపడివుందని అన్నారు. 1974 సంవత్సరం చిత్ర పరిశ్రమకు అంత ప్రోత్సాహకరంగా లేదని, ఈ పరిస్థితుల్లో నోము చిత్రం నూరు రోజుల పండుగ జరుపుకొని విజయం సాధించడం ముదావహమని, గర్వకారణమని అయినవన్నారు. ఒక చిత్రం ఎంతబాగా తీసినా, కళాకారులు ఎంతబాగా చేసినా, ప్రేక్షకులు ఇంకా ఎక్కువ కృషిని వారి నుంచి ఆశిస్తారని, వారినిసంతృప్తి పరచేందుకు నిరంతరం కృషి చేయవలసి వున్నదని అన్నారు. "నోము" చిత్ర నిర్మాతను, దర్శకుని, కళాకారులను ఆయన అభినందించారు.

నోము చిత్రంలో కథానాయకుడు రామకృష్ణ, కథానాయిక చంద్రకళ, కె. వి. పటం నిర్మాత మురుగన్, రచయిత ఎన్. ఆర్. నంది హాజరైయుండి ఈ చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో నటించిన జయసుధ, శరత్‌బాబు, వై. వి. రాజు, దర్శకుడు సట్టు, ఇతర సాంకేతికవర్గం కూడా వేదిక నలంకరించారు.

ప్రారంభంలో శ్రీ ధారా సత్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ వెంకట్రామయ్య (విజయ పిక్చర్స్), నటీనటులకు, సాంకేతిక నిపుణులకు పూలహారాలు సమర్పించారు.

శ్రీ ఎన్. టి. రామారావు ఈ చిత్రంలో కళాకారులు, సాంకేతిక నిపుణులు, పంపిణీదారులు, చిత్రాన్ని నూరు రోజులు ప్రదర్శించిన థియేటర్ల యజమానులకు మొమెంటోలు బహూకరించారు.

ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేసిన విజయ పిక్చర్సు, విజయ సురేష్ పిక్చర్స్, శ్రీ జైహింద్‌టాకీస్ తరపున నోము చిత్ర

(మిగతా 4 వ కాలంలో)

తమిళనాడులో విద్యుత్ కోత

మద్రాసు, డిసెంబరు 1: తమిళనాడులో విద్యుత్ వాడకంలో అన్ని పారిశ్రామిక, వాణిజ్య వాడకందార్లకు 40 శాతం, అత్యవసర సర్వీసుల వాడకంలో 15 శాతం కోత నేటినుంచి అమలులోకి వచ్చింది. వ్యవసాయానికి ఈ కోత లేకుండా మినహాయించారు.

వర్షాలు సకాలానికి కురవక పోవడం, వైవేలి థర్మల్ స్టేషన్‌లో రెండు విభాగాలు మూత పడడం వగైరా కారణాలవల్ల విద్యుత్ సప్లయి తగ్గిన కారణాన ఇలా వాడకంపై కోతలు విధించబడినట్లు ప్రభుత్వం నేడొక ప్రకటన ద్వారా వివరించింది.

సింగపోరులో వాడకం నెలకు 250 యూనిట్లు వరకు వున్న వారికి ఇబ్బందిపుండదు.

మినహాయింపులకు మించిన వాడకాలు జరిగితే మామూలు రేట్లకు ఒకటిన్నర రెట్లు వసూలు చేస్తారు.

దక్షిణరైల్వే వారు, విద్యుత్ కోత కారణంగా విద్యుత్ రైళ్ల సంఖ్యను 257నుంచి 221 కి తగ్గించారు. అయితే రద్దీ సమయంలో తిరిగే రైళ్ళ సంఖ్యను కాని, రాకపోకలను కాని తగ్గించ లేదని రైల్వే శాఖవారు ప్రకటించారు.

మధ్యప్రదేశ్‌లో 25 వేల క్వింటాళ్ల అక్రమ నిల్వల ధాన్యం పట్టివేత

రాయ్‌పూరు, డిసెంబరు 1: మధ్యప్రదేశ్‌లోని అధికారులు అక్రమ నిల్వలను బయటకు తీయటానికై రాయపూరు, దుర్గ్, రాజనందగావ్ జిల్లాలలో రెండు రోజులుగా జరిపిన దాడులలో 2500వు క్వింటాళ్ల ధాన్యాన్ని పట్టుకున్నారు.

అక్రమంగా ధాన్యం దాచిపెట్టిన రైతులకు నోటీసులు పంపించామనీ, యీ అక్రమ నిల్వల వెలికితీత ఉద్యమం కొనసాగుతుందని రాయపూరు డివిజన్ కమిషనర్ శ్రీ అబ్బి నిన్న విలేకరులకు తెలియజేశారు.

సహకారరంగం: ఆర్థికాభివృద్ధి

విజయవాడ, డిశంబరు 1: రాష్ట్ర తనఖాబ్యాంకు తాత్కాలిక అధ్యక్షులు శ్రీ బి. రత్నసభాపతి లయన్స్ క్లబ్ (పటమట) ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ మనదేశం ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని సహకార రంగం ద్వారానే ఆర్థికాభివృద్ధి, సాంఘిక ప్రగతి సాధ్యమని చెప్పారు.

1948లో జాతీయ సంపద 4 వేల కోట్లు ఉండగా, అది శతవాదు రు 53 వేల కోట్లకు పెరిగిందని, కాని ఈ సంపద పంపిణీ విధానంలో లోపాలవల్ల పేదల సంఖ్య 72శాతానికి పెరిగిందని ఆయన తెలిపారు.

సహకార రంగం కొంతమంది సంపన్నులకు మాత్రమే ఉపయోగ పడుతోందని, వారి ప్రాబల్యం నుంచి ఈ రంగం విముక్తి చెంది బలహీన వర్గాల చేతులలోకి పోయినప్పుడే బాగుపడుతుందని శ్రీ సభాపతి పేర్కొన్నారు.

అవినీతికి, సాంఘిక దురన్యాయాలకు వ్యతిరేకంగా శ్రీ జరుగుప్రకాశ్‌నారాయణ్ పడుతున్న ఉద్యమాన్ని మన రాష్ట్రంలోని వారు బలపరచాలన్నారు.

తొలుత క్లబ్ అధ్యక్షుడు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ సభికులకు స్వాగతం చెప్పారు. ప్రధాన అతిథి శ్రీ రత్నసభాపతిని శ్రీ డి. రాధాకృష్ణమూర్తి పరిచయం చేశారు.

(6వ కాలం తరువాయి)

నిర్మాత, దర్శకుడు, కళాకారులకు సమర్పించిన ప్రశంసాపత్రాన్ని శ్రీ సిరిపురపు కోటేశ్వరరావు చదివారు. రామకృష్ణ అభిమాన సంఘంవారు కూడా సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ డి. బ్రహ్మేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

సుప్రసిద్ధం "నోము" చిత్ర కళాకారులు సాంకేతిక నిపుణులు గౌరవార్థం ఇచ్చిన విందులో పాల్గొంటారు.

ESTD. 1923 REGISTERED NO. 1131
దిండుగల్ చంద్రవిలాస్
వాసనా పొగాకు & తుండుపొగాకు
తయారుచేయువారు: M.K.M. & బ్రదర్సు
మెయిన్ రోడ్ దిండుగల్ * 33 బందరు వీధి, మదరాసు.1.

నేడే గొప్ప తగ్గింపు ధరల అమ్మకం!
ఇంతవరకు 25% డిస్కౌంటుతో లభించిన
* చీరెలు * షర్టింగులు
* సూటింగులు
అందచందాలు చిందిస్తూ ఆకర్షణ రేకెత్తించే రకరకాల డిజైనులలో మీకు నచ్చిన రంగులతో ఇప్పటి సిల్కు తగ్గింపుధరల దృష్ట్యా నేటినుంచి
SAVE 30% TO 40%
తగ్గింపు ధరలకు లభించగలవని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
ఎల్లప్పుడూ మీ సేవలో
ధన్ రూప్స్
రామమోహన్ లైబ్రరీహాల్ (మేడపైన) బందరు రోడ్, విజయవాడ-2

స్వర్గీయ యస్.వి.రంగారావు తన అపూర్వనటనతో తనకు తానే సాటి అని నిరూపించుకున్న చక్కని కుటుంబచిత్రం!
జీవితాశయం

"మీరు రసాయనిక ఎరువులు ఎంత వేసారన్నది కాదు– అవి సరిగ్గా వేసారా అని!"

సరియైన పద్ధతి యాజమాన్యంతో పాటు సామాన్యపు మోతాదులలో రసాయనిక ఎరువు వేస్తే, అధిక దిగుబడి వస్తుంది. అదిగాకుండా పద్ధతి యాజమాన్యం అవసరతకన్న ఉంటే, ఎక్కువ మోతాదుల్లో రసాయనిక ఎరువు వేసినా తక్కువ దిగుబడులే వస్తాయి.

గుర్తుంచుకోవలసిన ముఖ్యాంశాలు:
- మీ భూమికి కావలసిన రసాయనిక ఎరువు అవసరాల కోసం భూసార పరీక్ష చేయించండి. దీనివలన తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వస్తాయి. మీ జువారీ విత్తేటప్పుడు సంప్రదించండి మీ భూమి యొక్క సారాన్ని, జువారి వ్యవసాయ పరిశోధన కార్యాలయంలో ఉచితంగా పరీక్ష చేయించుకోండి—యిది వ్యవసాయదారుల కోసం ఒక మనమైన సేవ.
- పర్సిరొట్ట ఎరువు, కంపోస్టు, పశిన పెంట–వీటిని బాగా లాభదాయకంగా వినియోగించుకోండి. పప్పు దినుసుల పంటలు పెంచటం, క్రిమి సంబంధమైన పదార్థాల పద్ధతులలో సాగుచెయ్యటం వల్ల భూసారం పెరిగి, రసాయనిక ఎరువుకు అదనంగా తోడ్పడుతుంది.
- అధిక దిగుబడినిచ్చే విత్తనాలను వాడండి.
- లభ్యమయ్యే నీటిని లాభదాయకంగా వాడండి.
- రసాయనిక ఎరువులు వేసే పద్ధతులు, తరుణం, నీటికి సంబంధించిన సూచనలను శ్రద్ధగా పాటించండి.
- కలుపు తీసి పంటను కాపాడండి. క్రిమి కీటకాల నుంచి, తెగుళ్ళ నుంచి మీ పంటను రక్షించండి.
- పంట కోసే విధానం సరియైనది అవలంబించండి.

జువారి అగ్రో కెమికల్స్ లిమిటెడ్, గోవా.
ప్రాంతీయ విక్రయ కార్యాలయాలు: బెంగుళూరు, ఢిల్లీ, బొంబాయి, నాగపూర్, పూనా, సికింద్రాబాద్
JAI KISAAN
పంబాసి–ZUA.30-140 TL (R)

ఉచితం
ప్రతి 50 గ్రాముల సీసాతోను 95 గ్రాముల పార్లే గ్లూకో బిస్కట్ల ప్యాకెట్ ఒకటి
ప్రతి 175 గ్రాముల డబ్బాతోను 300 గ్రాముల పంచదార
Ricoffy INSTANT
FREE 300 gms SUGAR with this tin
HI-STRENGTH
FREE pack of 95 gms PARLE GLUCO Biscuits
రికాఫీ ఇన్‌స్టంట్
ప్రత్యేక రుచితో స్పెషలే కాఫీ
NRCM-3 TEL.